

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శనివారం | 04 నవంబర్ 2023 | www.navatelangana.com

నామినేషన్‌లో ఆకర్షణగా నిలిచిన రూ.10 నాణేలు

- వినూత్నంగా డిపాజిట్



నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం నియోజకవర్గం నామినేషన్ల తొలి రోజు ఆజాద్ అధికార సేన పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో డిపాజిట్‌గా చెల్లించే రూ.10 వేలను వినూత్నంగా 1000 రూ.10 నాణేలు రిటర్నింగ్ అధికారికి ఇచ్చారు.

కౌంట్ డౌన్ స్టార్ట్...!

- సర్వత్ర ఎలక్షన్ ఫీవర్
- ఇక నామినేషన్ల పర్వం
- ముహూర్తం కోసం వెయిటింగ్
- ఎన్నికల ప్రక్రియ షురూ
- జిల్లాపై అధికారుల డేగ కన్ను

సీఎస్‌లో...

శాసనసభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా
- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఏర్పాట్లు
- ఎస్పీ డాక్టర్ వినీత్ వెల్లడి

సీఎస్‌లో...

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ

- ఈనెల 10న అభ్యర్థి నామినేషన్ దాఖలు
- సమావేశంలో పోతినేని,మందడపు, నున్నా, పాలడుగు



నవతెలంగాణ-బోనకల్

మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఈనెల 10వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తారని, ఈ ఎన్నికలను ప్రతి కార్యకర్త సవాలుగా తీసుకొని సైనికుల పనిచేసి సీపీఐ(ఎం) సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని జానకిపురంలోని తేజ ఫంక్షన్ హాల్లో సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎన్నికల సన్నహక సమావేశం డివిజన్ ఇంచార్జి చింతలచెరువు కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పోతినేని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2018 నుంచి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలపడుతూ వచ్చిందని, అందుకోసమే బీఆర్ఎస్‌ని వామపక్షాలు మునుగోడు ఎన్నికలలో బలపరిచాయన్నారు. తెలంగాణలో బీజేపీని ఓడించగలిగే పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు ఇవ్వాలని కేంద్ర కమిటీ నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే మునుగోడు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌తో ఎన్నికల సర్దుబాటుకు సీపీఐ(ఎం) ప్రయత్నించిందన్నారు. కాని బీఆర్ఎస్ రాష్ట్ర అధినేత కేసిఆర్ బీజేపీతో ఒప్పందం చేసుకోవడంతో బీఆర్ఎస్‌తో తెగతెంపులు చేసుకున్నట్టు తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శితో సర్దుబాటు కోసం ఫోన్ చేశారని, అందులో భాగంగానే సర్దుబాటు కోసం సీపీఐ(ఎం) ప్రయత్నాలు చేసిందన్నారు. కాని చివరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ అడిగిన స్థానాలు ఇవ్వకుండా కాంగ్రెస్ అవమానపరిచిందన్నారు. చివరకు వారు ఇస్తానన్న మిర్యాలగూడ, వైరా నియోజకవర్గాలను కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కర్ణాటక రాష్ట్ర ఫలితాలతో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గానికి తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం కోసం మధిరలో సీపీఐ(ఎం) అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికులా, మిలిటెంటుగా

మిగతా 3లో...



మాయ మాటలతో మభ్య పెట్టేవారిని నమ్మకండి

- రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌కే సాధ్యం
- ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలి
- విలేకర్ల సమావేశంలో ఎంపీ వద్దిరాజు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఎన్నికలప్పుడు మాయ మాటలు చెప్పి, మభ్య పెట్టేవారిని నమ్మవద్దని, రాష్ట్ర అభివృద్ధి ఒక్క కేసీఆర్‌కే సాధ్యమని, పేదలకు ఉపయోగకరమైన అద్భుతమైన మ్యానిఫెస్టో బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిందని, ఈనెల 5న కొత్తగూడెం విచ్చేయనున్న మహానేత కేసీఆర్‌కు అపూర్వ స్వాగతం పలుకుదామని, ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని కొత్తగూడెం నియోజక వర్గం ఇన్‌చార్జీ, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, పినపాక అశ్వారావుపేటల ఇన్‌చార్జీలు కోనేరు సత్యనారాయణ, వెంకటరమణలతో కలిసి మాట్లాడారు. పేదలకు ఉపయోగకరమైన అద్భుతమైన మ్యానిఫెస్టో కెసిఆర్ సొంతమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈనెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసేందుకు, సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఇతర పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకుని నియోజకవర్గం ముఖం చూడకుండా హైదరాబాద్ నగరానికే పరిమితమవుతారని విమర్శించారు. అందుకు భిన్నంగా తమ పార్టీ ఎమ్మెల్యేలు, అభ్యర్థులు ప్రతి నిత్యం

మిగతా 3లో...

సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసేది కమ్యూనిస్టులే

- ఉద్యమ పోరాటాలను నిర్వహించే సీపీఐ(ఎం)ని గెలిపించండి
- జిల్లా కార్యదర్శి కనకయ్య



నవతెలంగాణ-దుమ్ముగూడెం

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని, నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోడు భూముల పోరాటంలో పార్టీ కార్యకర్తలు అనేక మార్లు జైలు జీవితం గడిపారని కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి కార్యకర్తలను నిర్బంధించారని అటువంటి పోరాట ఫలితంగానే నేడు ప్రభుత్వం దిగివచ్చి పోడు భూములకు హక్కుపత్రాలు అందజేయడం

మిగతా 3లో...

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పిట్టల అర్జున్

- ప్రకటించిన రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-అశ్వారావుపేట



విద్యార్థి దశలోనే వామపక్ష భావ జాలంతో విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘం నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం కార్మిక - శ్రామిక రంగాల పథగామిగా పనిచేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు, దమ్మపేట మండలం ముకుందా పురం వాసి పిట్టల అర్జున్‌ను సీపీఐ(ఎం) అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ రాష్ట్ర కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర

మిగతా 3లో...

నామినేషన్లు షురూ..

- ఖమ్మం జిల్లాలో 5.. భద్రాద్రిలో రెండు దాఖలు
- ఖమ్మంలో పాలేరు, ఖమ్మం.. కొత్తగూడెంలో కొత్తగూడెం, ఇల్లెందు
- తొలిరోజే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నామినేషన్



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల నామినేషన్ల ఘట్టం శుక్రవారం మొదలైంది. ఈనెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాలకు గాను రెండింటికి నామినేషన్లు దాఖలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ రెండు నియోజకవర్గాలకు తొలి రోజు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడు నామినేషన్లు దాఖలు కాగా పాలేరు స్థానానికి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. వైరా, మధిర, సత్తుపల్లి స్థానాలకు

మిగతా 7లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
ఖమ్మం
శనివారం | నవంబర్ 04 2023 | www.navatelangana.com

పాలేరులో రెండు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి రోజు శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఉదయం పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఆర్ఓ) రాజేశ్వరీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభించారు. ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం పంచాయతీ సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఎదురుగట్ల చిట్టిమల్లు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పసుమర్తి శ్రీనివాస్ ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున నామినేషన్ దాఖలు చేశారు.

చింతకాని మండల సేవాదళ్ అధ్యక్షుడిగా సతీష్

నవతెలంగాణ-చింతకాని



చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా చిన్న మండల గ్రామానికి చెందిన పర్సగాని సతీష్ ఎంపికయ్యారు మండల సేవాదళ్ కమిటీ ఉపాధ్యక్షులుగా మోచర్ల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శిగా కంచర్ల సైదులు కార్యదర్శిగా నాగేశ్వరరావు కోశాధికారిగా నాగరాజు ఈసీ సభ్యుడిగా రాంబాబు ను ఎంపిక చేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించిన మధిర శాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు షబ్బీర్, గురుమూర్తి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా సాగించారు. పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కొరకు 42వ డివిజన్ అంతట వాల్ పోస్టర్స్, ఇంటి ఇంటికి డోర్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ ముజీబ్,షాదిఖానా డైరెక్టర్ ముజాహిద్, మైనార్టీ నగర అధ్యక్షుడు షంసుద్దీన్, హకీమ్, సోహెల్, నయీం, కుమ్మరి నరేష్, జాని, తజ్ముల్ల, అబ్బాస్, హుస్సేన్, నాని,లింగరాజు, మహిళా నాయకులు పర్వీన్, రమాదేవి, శైలజ, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భాగం రాకేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

నవ తెలంగాణ - బోనకల్



మధిర పట్టణంలోని సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్‌లో ఆదరణ సేవ ఫౌండేషన్‌లో ప్రజా క్షేమమే ధ్యేయంగా ప్రజల బాగోగులే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భాగం రాకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు, మతిస్థిమితం లేని వారికి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపక కురాలు నిస్సి హరిణి అన్నదానం చేసిన దాత భాగం రాకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాకేష్ పుట్టినరోజు సందర్భంగా ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా బోనకల్లులో ఉన్న దివ్య దయాల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భాగం రాకేష్ తండ్రి భాగం రాధాకృష్ణ, భాగం నాగేశ్వరరావు, కావూరి వెంకట్రావు, భాగం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

10 న సీపీఐ(ఎం) మధిరలో నామినేషన్

నవతెలంగాణ-చింతకాని

ఈనెల10న మధిర అసెంబ్లీ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) నామినేషన్ దాఖలు చేయనుందని పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) చింతకాని మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హక్కుల కోసం పోరాడే ఎర్రజెండాను ఆదరించాలని కోరారు. 10న మధిర లో జరిగే సీపీఐ(ఎం) పార్టీ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకట నరసయ్య, అలస్యం రవి, రాచబంటి రాము, కాటబత్తిని వీరబాబు, పంగా గోపయ్య, పులి యజ్ఞనారాయణ, బల్లి చిన్నవీరయ్య, వాకా సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జీపీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు అరుదైన శస్త్రచికిత్స

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలోని జీపీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ మహిళలకు అరుదైన శస్త్రచికిత్స ఖమ్మం బృందా హాస్పిటల్ విజయవంతంగా నిర్వహించింది. రఘునాథపాలెం మండలం చెరువుకొమ్ముతండ గ్రామానికి చెందిన గుగులోత్ సక్రి అనే మహిళకు కడుపులో నొప్పి రావడం వల్ల ఖమ్మంలోని అన్నీ ప్రైయివేట్ హాస్పిటల్స్‌కు తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వారి కుటుంబ సభ్యులు విషయాన్ని జీపీఆర్ ట్రస్ట్ బృందానికి తెలియజేయగా ట్రస్ట్ చైర్మెన్ గుర్రం సత్యనారాయణ బృందా హాస్పిటల్‌లో డాక్టర్ రామస్వామి(సర్జన్) ఆధ్వర్యంలో లక్ష రూపాయలకు అయ్యే సర్జరీ (ఫై బ్రైడ్)ని కేవలం 15వేల రూపాయలతో చేసి కడుపులో ఉన్న 1.5 కేజీల గడ్డను తొలగించి విజయవంతం చేశారు. డాక్టర్ రామస్వామి బృందం...ఇటువంటి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి అతి తక్కువ ఖర్చుతో సర్జరీ చేసినందుకు ట్రస్ట్ చైర్మెన్ బృందా హాస్పిటల్ మేనేజ్‌మెంట్ గుర్రం సత్య నారాయణకు, డాక్టర్ రామస్వామి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చెట్టుకి ఉరేసుకుని ప్రేమికుల ఆత్మహత్య

నవతెలంగాణ - బోనకల్



ఓ ప్రేమ జంట ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వైరా రిజర్వాయర్ వద్ద గురువారం రాత్రి జరిగింది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బోనకల్ మండల పరిధిలోని రాపల్లి గ్రామానికి చెందిన చింతల సుమంత్ (19) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల హైదరాబాదులో ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద సుమారు నాలుగు నెలల క్రితం సుమంత్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేశాడు. ట్రాక్టర్ యజమాని ఇంటి పక్కనే దారగాని ప్రభాకర్ ఇల్లు ఉంది. నిత్యం ట్రాక్టర్ యజమాని ఇంటి వద్దకు వెళ తున్న క్రమంలో ప్రభాకర్ కుమార్తె ఐశ్వర్య పరిచయ మైంది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. అయితే ఐశ్వర్య వైరాలోని గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఐశ్వర్యకు ఇటీవల రెండు మూడు సార్లు ఫిట్స్ రావడంతో తల్లి తులసి కాలేజీ మాన్పించి ఇంటి వద్దనే ఉంచుతుంది. ఈ సమయంలోనే సుమంత్ ఐశ్వర్యను ప్రేమించాడు. ఈ క్రమంలో గత నెల 31వ తేదీన సుమంత్, ఐశ్వర్యను తీసుకొని హైదరాబాదు వెళ్ళాడు. దీంతో ఐశ్వర్య తల్లి తులసి గత నెల 31వ తేదీన బోనకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్ఐ బి సాయికుమార్ సుమంత్ ఫోన్‌కు ఫోన్ చేసి ఐశ్వర్యను తీసుకొని బోనకల్ పోలీస్ స్టేషన్‌కి రావాలని చెప్పారు. దీంతో సుమంత్, ఐశ్వర్యను తీసుకొని గురువారం వైరా రిజర్వాయర్ దగ్గర చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. వైరా రిజర్వాయర్ వైపు వెళ్లిన కొంతమంది చూసి వైరా పోలీసులకు సమాచారం అందించారు. వైరా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వైరా పోలీసులు తెలిపారు. అయితే ప్రేమికుల మృతదేహాలను మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇలా ఉండగా ఐశ్వర్య తండ్రి ప్రభాకర్ రెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. రెండు నెలల అనంతరం ప్రభాకర్ టీవీఎస్ ఆధారంగా బంధువులు గుర్తించారని తెలిపారు. అప్పటికే ప్రభాకర్ చావం పూర్తిగా కుళిపోయిందని తెలిపారు.

కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తా.... దమ్ముంటే నా మీద పోటీ చేయ్

పువ్వాడ అజయ్‌కు కార్పొరేటర్ చావా సవాల్

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 10వ డివిజన్లోని కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తా, దమ్ముంటే పోటీ చేసి గెలుస్తావా అని మంత్రి అజయ్ కుమార్‌కి 10వ డివిజన్ కార్పొరేటర్ చావా నారాయణరావు సవాల్ విసిరారు. శుక్రవారం ఖమ్మంలోని తుమ్మల క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ డివిజన్‌కి రూ.13 కోట్లు ఇచ్చానని చెబుతున్నారని, అది నా సొంతానికి ఇవ్వడం లేదని, డివిజన్లోని కష్టపడి అభివృద్ధి చేశానని, అవి కూడా మున్సిపాలిటీలో పనులు చెల్లింపు డబ్బులే తప్ప నీ సొంత జేబులో డబ్బులు ఏమి ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా అవాకులు చవాకులు మానుకోవాలన్నారు. "నేను ఆంధ్ర నుండే వచ్చాను...అజయ్‌కుమార్ మీరు కూడా ఆంధ్ర నుండేగా వచ్చింది...మీరు ఎర్రబస్సులో వచ్చారు..నేను కారులో వచ్చాను. అది గుర్తుంచుకో... మాకు ఊరులో 50 ఎకరాలు భూమి ఉంది, నిజమైన రైతు కుటుంబం మాది కష్టపడి వ్యవసాయం చేసే కుటుంబం మాది. నిబద్ధతతో కష్టపడి పైకి వచ్చాను. నీకు లాగా రౌడీయిజం చేయలేదు..." అన్నారు. గురువారం డివిజన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మంత్రి అజయ్‌కు ప్రజలు కరువయ్యారని, ఇతర డివిజన్ నుంచి ప్రజల్ని తెచ్చుకొని సభ నడిపించుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మోసం చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో నాయకులు పోట్ల వీరేందర్, రావూరి సైదబాబు, కార్పొరేటర్ పాకాలపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీల కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రాన్ని శుక్రవారం ఖమ్మంలోని తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీల మేనిఫెస్టోలలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఉద్యమకారుల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించి ప్రతి తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ప్రకటించింది, దీన్ని ఉద్యమకారులుగా స్వాగతిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు షేక్ మస్తాన్, కామ ప్రభాకర్, నరసింహారావు, నాగులమీరా, ప్రణయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి

బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్

నవతెలంగాణ - బోనకల్

బీఆర్ఎస్ అభ్యర్థి విజయంతోటే మధిర నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గం అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన పలు కుటుంబాలు బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు సమక్షంలో శుక్రవారం చేరారు.ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ...కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బోనకల్ గ్రామ గిరిజన కాలనీకి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరటం చాలా సంతోషమని, పార్టీలో చేరుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున్ రావు, బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి తేళ్ళూరి రమేష్, రైతుబంధు కన్వీనర్ మోర్ల నరసింహారావు, మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, గుగులోత్ శ్రీనివాసరావు, భూక్యా శ్రీను,గోంగూర రమేష్, గంగుల పుల్లయ్య ,మాజీ ఎంపిటిసి మందా హైమావతి , అంతోటి జమలమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

చింతకాని : రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదు కుటుంబాలు, ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మెన్, మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు సమక్షంలో గ్రామ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, నాగేశ్వరరావు చెన్నంశెట్టి శ్రీను, భూషయ్య, రాయపాటి అప్పారావు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కమల్ రాజు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుకుంట్ల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ కొన్నెబోయిన కుటుంబరావు, మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, జెడ్పిటిసి పరచగాని తిరుపతి కిశోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, గ్రామశాఖ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ : మధిర నియోజకవర్గంలో బారాస అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ ముదిగొండ గ్రామంలో బారాస ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిరలో లింగాల కమల్ రాజును గెలిపిస్తే ప్రజలకు సంక్షేమ ఫలాలు మరింతగా అందుతాయని బారాస నాయకులు ఎర్ర వెంకన్న ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు తేరాల రామారావు, తోట ధర్మారావు, ఎస్కే ఖాజా, కొమ్మూరి రమేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ
- ఈనెల 10న అభ్యర్థి నామినేషన్ దాఖలు
- సమావేశంలో పోతినేని,మందడపు, నున్నా, పాలడుగు

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రతి కార్యకర్త గ్రామపంచాయతీ ఎన్నికలలో పనిచేసిన విధంగానే సీపీఐ(ఎం) అభ్యర్థి విజయం కోసం కంకణం కట్టుకోవాలని కోరారు. ప్రతి కార్యకర్త తమ శక్తి నంతటని కూడగట్టుకొని, ఉద్యమ ప్రతిష్ఠ నిలుపుకొనే విధంగా, పెంచుకునే విధంగా పనిచేయాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి ప్రతి గ్రామము నుంచి సీపీఐ(ఎం) సానుభూతిపరులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) సత్తా చాటాలని కోరారు. మధిర నియోజక వర్గం బోడపూడి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రులు నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు బోడెపుడి వెంకటేశ్వరరావుని ఆదర్శంగా తీసుకొని ఎమ్మెల్యేలు పనిచేయాలని సూచించారన్నారు. ఆ విధంగా బోడేపూడి వెంకటేశ్వరరావుని స్ఫూర్తిగా చేసుకొని సీపీఐ(ఎం) అభ్యర్థి కోసం ప్రతి ఒక్కరూ నిరంతర కృషి చేయాలని కోరారు. మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కోరారు. శుక్రవారం నిర్వహించిన సీపీఐ(ఎం) సమావేశంలో వారు మాట్లాడారు. మన రాజకీయ విధానాన్ని తెలియజేసేందుకే మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందన్నారు. ఎర్ర జెండా గురించి కొంతమంది అవాలు చవాకులు పేలుతున్నారని, వాటిని సీపీఐ(ఎం) శ్రేణులు తిప్పి కొట్టాలని కోరారు. సీఐటీయూ జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు మాట్లాడుతూ బూర్జువా పార్టీలకు, పెట్టుబడిదారులకు కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికలలో గెలవటం ఇష్టం ఉండదన్నారు. సీపీఐ(ఎం) శ్రేణులు పట్టుదలగా పని చేయాలని, ఆ విధంగా పని చేస్తే మధిరలో సీపీఐ(ఎం) అభ్యర్థి విజయం సాధించడం ఖాయమన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మధిర నియోజకవర్గం సీపీఐ(ఎం)కు బలమైన కేంద్రమని, మధిర నియోజకవర్గంలో వాళ్లను, వీళ్ళను గెలిపించడం, ఓడించడమో కాదు సీపీఐ(ఎం) అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గంలో మన శక్తి ఏమిటో తెలంగాణ రాష్ట్రానికి చూపించాలన్నారు. ఎన్నికలను డబ్బులు మాత్రమే గెలిపించవని, ఆ విధంగా చూస్తే బూర్జవా పార్టీ అభ్యర్థులు అందరూ డబ్బులు పంచుతున్నారని, కాని ఒకే అభ్యర్థి గెలుస్తున్నాడన్నారు. ఈ విషయాన్ని ప్రతి సీపీఐ(ఎం) కార్యకర్త గుర్తుంచుకోవాలన్నారు. డబ్బు పంచటం చట్ట విరుద్ధమని తెలిపారు. దానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) కార్యకర్తలు పని చేయాలన్నారు. అదేవిధంగా అలాంటి వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాడింది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న పాలడుగు భాస్కర్ కార్మిక వర్గ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాల నిర్వహించారన్నారు. ఇటీవల మధిర నియోజకవర్గంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయన్నారు. ఆ పోరాటాల స్ఫూర్తితో కార్మిక వర్గం, ప్రజలు సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేసే విధంగా కార్యకర్తల పని చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి మధిర నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉండేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి నిరూపించాలన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు బండి పద్మ, వాసిరెడ్డి, వరప్రసాదరావు, శీలం నరసింహారావు, బీవీకే ట్రస్ట్ జనరల్ మేనేజర్ ఎనిగండ్ల శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) ఎర్రుపాలెం మధిర రూరల్, మధిర పట్టణ, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాల కార్యదర్శులు దివ్య వరయ్య, మందా సైదులు, మండల కుమారి, దొండపాటి నాగేశ్వర రావు, మడిపల్లి గోపాలరావు, బట్టు పురుషోత్తం, టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు తాళ్లూరి ఆంజనేయులు, మధిర నియోజకవర్గంలోనే సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసేది కమ్యూనిస్టులే

- ఉద్యమ పోరాటాలను నిర్వహించే సీపీఐ(ఎం)ని గెలిపించండి
- జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 8 సార్లు ఎర్ర జెండా ఎగురవేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు భద్రాచలం ఎమ్మెల్యేలుగా పలుమార్లు పనిచేసి అవినీతికి తావు లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి నీతి నిజాయితీగా ప్రజలకు సేవలు అందించి రాష్ట్రంలోనే ఆదర్శమైన పాలన అందించిన చరిత్ర వారికి ఉందన్నారు. తునికాకు బోనస్ ప్రజలకు ఇప్పించడంలో సీపీఐ(ఎం) కీలక పాత్ర పోషించిందని అన్నారు. శ్రామిక వర్గ ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండదండగా నిలబడి కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించిందని తెలియజేశారు. జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్, బి.రమేష్, కొర్సా చిలకమ్మ యలమంచి శ్రీనుబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, మర్మం సమ్మక్క, వాగే ఖాదర్ బాబు, సోయం వీర్రాజు, సరియం ప్రసాద్, మహమ్మద్ బేగ్, గుడ్ల సాయి రెడ్డి, బొల్లి సత్యనారాయణ, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ లు పూనెం కనకదుర్గ, మీడియం జయ, తొడం తిరుపతిరావు, కూరం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలతో మభ్య పెట్టేవారిని నమ్మకండి

- రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌కే సాధ్యం
- ప్రజా ఆశ్వీర్వాద సభ విజయవంతం చేయాలి
- విలేకర్ల సమావేశంలో ఎంపీ వద్దిరాజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల మధ్యనే ఉంటారని స్పష్టం చేశారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, అద్భుతమైన మ్యానిఫెస్టో ప్రకటించిన మహానేత చంద్రశేఖర రావును శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉంచేందుకు కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కేసీఆర్ సభకు సుమారు 80,000మంది హాజరు కానున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అసెంబ్లీలో అందరి కంటే సీనియర్ సభ్యుడిగా ఉన్న వనమాకు ఇవే చిట్టచివరి ఎన్నికలని, నియోజకవర్గాన్ని రూ.3,000కోట్లతో ప్రగతి పదంలో పరుగులు పెట్టించిన వెంకటేశ్వరరావు అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పిట్టల అర్జున్

- ప్రకటించిన రాష్ట్ర కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పార్టీ పోటీ చేసే నియోజక వర్గాలు, అభ్యర్థుల జాబితాను శుక్రవారం ప్రకటించారు. పిట్టల అర్జున్ తల్లీదండ్రుల నాగులు-సీతమ్మ, భార్య ధనలక్ష్మి, ఇద్దరు సంతానం గ్రామం ముకుందాపురం. ఈయన 20 ఫిబ్రవరి 1975 జన్మించారు. బీఏ వరకు చదివారు. రాజకీయ ప్రస్థానం భారత కమ్యూనిస్ట్ పార్టీ(మార్క్సిస్ట్) అనుబంధం విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ద్వారా 1994లో ప్రారంభం అయింది. విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారంతో పాటు విద్యారంగంలో అనేక సంస్కరణల కోసం పలు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. 2011 నుంచి 2021 వరకు దమ్మపేట మండల కార్యదర్శిగా పని చేసారు. పోడు భూములు సాధనకోసం కేసులు నమోదు అయ్యాయి. 2011 నుండి నేటి వరకు సీఐటీయూ జిల్లా కమిటీ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన కార్మికులు, నిర్మాణ రంగ కార్మికులు, హమాలీల సమస్యలు పై నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్నారు.





నూతన ప్రెస్ క్లబ్ 2 ఏర్పాటు

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఫయీమ్, శేఖర్

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

మండలంలో శుక్రవారం నూతనంగా రెండో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, దానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా స్థానిక నవతెలంగాణ రిపోర్టర్ మహమ్మద్ ఫయీమ్, మనం దినపత్రిక రిపోర్టర్ తాళ్లపల్లి శేఖర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే కోశాధికారిగా ప్రజా ప్రతిభ దినపత్రిక రిపోర్టర్ మొహమ్మద్ ఖలీల్ ఎన్నిక కాగా, గౌరవ సలహాదారుడిగా అంబోజు ప్రవీణ్ ప్రజా జ్యోతి రిపోర్టర్‌ను ఎన్నుకున్నారు

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఖమ్మం
O.S NO. 1274/2023

బిట్వీన్:
1) మద్దుల కలమ్మ
2) మద్దుల గోపి .....వాదులు

మరియు

1) కొండ ఉమ
2) ఎవరికి సంబందించితె వారికి .....ప్రతివాదులు

టు,
ఎవరికి సంబందించితె వారికి

పైన తెలిపిన వాదులు లేటు మద్దుల కొండయ్య గారి భార్య మరియు కుమారుడు అయి ఉన్నారు. లేటు మద్దుల కొండయ్య గారు మరణించినారు. వారికి వాదులు తప్ప ఇతర లీగల్ గా వారసులు ఏవరూలేరు కావున వాదులును లేటు మద్దుల కొండయ్య గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపినిన కోర్టు వారి నందు లీగల్ హెయిర్స్ ఆఫ్ డిక్లరేషన్ దావాను దాఖలు పరిచినారు. ఇట్టి దావా ది: 21-11-2023 న వాయిదా ఉన్నది. ఎవరికైనా ఏమైనా అభ్యంతర, ఆక్షేపణలు ఉన్నయెడల ది: 21-11-2023న ఉ॥గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిని కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు. లేనియెడల కేసు మీ పరోక్షములో తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
గొళ్లముడి సత్యప్రసాద్
న్యాయవాది
ఖమ్మం

మహారాజశ్రీ గౌరవ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఖమ్మం
O.S NO. 1283/2023

బిట్వీన్:
కుడుముల వెంకట సత్యనారాయణ .....వాది

మరియు

1) తహశీల్దార్ ఖమ్మం అర్బన్
2) ఎవరికి సంబందించితె వారికి .....ప్రతివాదులు

టు
D2: ఎవరికి సంబందించితే వారికి

నోటీసు

పైన తెలిపిన వాది డిక్లరేషన్ దావా ఓ.యస్ నెం. 1283/2023 మహారాజశ్రీ గౌరవనీయులైన ఖమ్మం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. ఇట్టి దావా లో ఎవరికైనా అభ్యంతరములు ఉన్న వారి హాజరుకొరకు **ది: 21-11-2023 న వాయిదా కలదు.** ఆ రోజున మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని జవాబు తెలియజేయుటకు పైన తెలిపిన న్యాయస్థానం నందు ఉ॥గం॥ 10:30 ని॥లకు హాజరుకాగలరు. లేనియెడల కోర్టు వారు మీ పరోక్షంగా తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి అనుమతితో//
భూక్యా హారి
కొప్పుల కిశోర్ అంబేద్కర్
న్యాయవాదులు, ఖమ్మం
సెల్: 9849337100

ఖమ్మం
03/11/2023

మహారాజ శ్రీ గౌరవ ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు
ఓ.యస్ నెం1281/2023

బిట్వీన్ :
1.మద్ది వరలక్ష్మి
2.మద్ది వెంకట వీరభద్రరావు
3.మద్ది వెంకట లక్ష్మీ నరసింహారావు
4.కొత్తూరు భవానీ ...వాదులు

మరియు

1.వంగవీటి గోపాల్ ఫణి కుమార్
2.ఇట్టి విషయం ఎవరికి సంబంధించినచో వారికి ...ప్రతివాదులు

టు
ప్రతివాది నెం 2
ఇట్టి విషయం ఎవరికి సంబంధించినచో వారికి

నోటీసు

పైన తెలిపిన వాదులు డిక్లరేషన్ దావా ఓ.యస్ నెం1281 /2023 గౌరవ ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు దావా ధాఖలు చేసియున్నారు. అట్టి దావాలో మీ హజరు కొరకు ది.21-11 -2023 న వాయిదా ఉన్నది.కావున ఆ రోజు ఉదయం గం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని , న్యాయవాది ద్వారా గాని హజరై మీ ఆక్షేపణలు, అభ్యంతరాలు తెలియజేయగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్ష మందు తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో //
పొలిశెట్టి పద్మావతి
సోడే ధర్మేంద్ర
న్యాయవాదులు , ఖమ్మం
సెల్ : 8886599978,9848020640

వేలం ప్రకటన
మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు ఖమ్మం నందు
E.P NO. 18/2021
IN
O.S NO. 165/2014

బిట్వీన్:
పాకనాటి సీతారామిరెడ్డి .....DHR/వాది

మరియు

పెంట్యాల నాగేశ్వరరావు .....JDR/ప్రతివాది

పైన తెలిపిన డిక్రీ హోల్డర్/వాది, ప్రతివాది పైన తెలిపిన గౌరవ మొదటి అదనపు జిల్లా జడ్జి ఖమ్మం కోర్టులో ఇ.పి. నెం: 18/2021 ని వేసియున్నారు. ఇట్టి ఇ.పిలో దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తిని Proclamation of Sale కొరకు వేలం వేయబడును. ఇట్టి వేలంలో పాల్గొనుటకు ఆసక్తి కలిగినవారు ది.21-11-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు గౌరవనాయ మొదటి అదనపు జిల్లా కోర్టు ఖమ్మం నందు హాజరు కాగలరు.

షెడ్యూల్ ఆస్తి: ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరం, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్, ఖమ్మం అర్బన్ మండలం, దానవాయిగూడెం పార్క్ రోడ్డు, బుర్హనపురం పరిధిలో గల ఖాళీ స్థలం సర్వే నెం. 241 లో గల మొత్తం విస్తీర్ణం 1281 చ.గజములలో అవిభాజ్యపు 1/4 వంతు అనగా 320.25 చ.గజములు మొత్తం స్థిరాస్తికి హద్దులు: తూర్పు: వాగు, పడమర: దానవాయిగూడెం పార్క్ కు వెళ్ళు రోడ్డు, ఉత్తరం: దానవాయిగూడెం పార్క్ కు వెళ్ళు రోడ్డు, దక్షణం: బైపాస్ రోడ్డు.

కావున ఆసక్తి గలవారు ది: 21-11-2023 ఆ రోజు జరుగు వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.

//కోర్టు వారి ఉత్తర్వులతో//
కోటి రామకృష్ణ
న్యాయవాది
ఖమ్మం

మహారాజా శ్రీ గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఖమ్మం
ఇ.పి.నెం 62/2019
ఇన్
ఓ.ఎస్ నెం 358 /2016

బిట్వీన్ :
గోపు శ్రీనివాస రెడ్డి ...వాది

మరియు

పిల్లిగుండ్ల ముత్తయ్య @ పెద్ద ముత్తయ్య ...ప్రతివాది

టు
ప్రతివాది
పిల్లిగుండ్ల ముత్తయ్య @ పెద్ద ముత్తయ్య, తండ్రి: పెద్ద పాపయ్య, వయస్సు: 56 సం॥ వృత్తి: సుతారి, నివాసం: ఇంటి నెం 3-7-160/37, సుందరయ్య నగర్, ఖమ్మం నగరం, జిల్లా

నోటీసు

పైన పేర్కొన్న కేసు నందు ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు కోర్టు వారు పంపినా కూడా మీకు ముట్టనందున మీరు కోర్టు వారి ఎదుట హజరగుటకు ది. 22-11-2023న వాయిదా నిర్ణయించనైనది. కావున మీరు గాని, మీ యొక్క న్యాయవాది ద్వారా గాని ది. 22 -11- 2023 నాడు ఉదయం 10.30 ని॥లకు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఖమ్మం వారి ఎదుట హజరు కాగలరు. లేనియెడల కేసు మీకు పరోక్షంగా కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //
షేక్ హైదర్ అలి
న్యాయవాది
ఖమ్మం
సెల్ : 9849975071

ఖమ్మం
ది. 3-11-2023

మహారాజశ్రీ గౌరవ 2వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి వారి కోర్టు ఖమ్మం
MVOP NO. 141/2023

బిట్వీన్:
దామాల ప్రవీణ్‌కుమార్ ...క్లయిమ్ పిటీషనర్

మరియు

1) MD. గౌస్‌పాషా
2) SK. తాహేర్
3) చోల M/s జనరల్ ఇన్సూరెన్స్ కం లిమిటెడ్ ... రెస్పాండెంట్స్

నోటీస్

R1 – MD. గౌస్‌పాషా, తండ్రి : బాహర్ అలీ, Age : 42 సం॥ వృత్తి : డ్రైవర్ కమ్ ఓనర్ ఆఫ్‌ది ఆటో బేరింగ్ నెం. TS04 UD 1101, నివాసం: ఇం.నెం: 11-3-54, నెహ్రూనగర్, ఖమ్మం సిటీ అండ్ జిల్లా.

R2 – SK. తాహేర్, తండ్రి : Not Known, Age : మేజర్, క్రితం ఓనర్ ఆఫ్ ది ఆటో బేరింగ్ నెం. TS04 UD 1101, నివాసం. ఇంటి నెంబర్ 11-3-54, నెహ్రూనగర్, ఖమ్మం.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్స్ రెస్పాండెంట్ నెం. 1 & 2 అయిన మీపై మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాది 20-11-2023న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని తేదీ. 20-11-2023న ఉ॥ గం॥ 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు. లేనిఎడల కేసు మీ పరోక్షమున తీర్మాణించబడును.

// కోర్టు వారి అనుమతితో//
చార్లెస్ వినయ్
న్యాయవాది - ఖమ్మం



బేగ్‌ను రాజకీయ హత్య చేసిన ఘనుడు తుమ్మల

ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్

నవతెలంగాణ- ఖమ్మం

బేగ్‌ను పావుగా వాడుకుని రాజకీయ హత్య చేసిన ఘనుడు తుమ్మల నాగేశ్వరరావు అని బిఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఖమ్మంలోని 53వ డివిజన్ బుడెన్ బేగ్ కుమారుడు ప్రముఖ వైద్యులు నియాజ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్పీ క్యాంప్ లోని వారి నివాసంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వార్థంగా ఎంతో మంది రాజకీయ నాయకుల గొంతుకోసిన వ్యక్తి తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. రాజకీయంలో తను ఎదుగుతే చాలు అనే స్వార్థం తప్ప వేరే ఏ అవకాశం ఇంకొకరికి ఇవ్వలేదని తెలిపారు. గడచిన 9ఏళ్లలో ఇక్కడ నేను చేసిన అభివృద్ధిని కూడా అతనే చేసినట్టు చెప్పుకునే వ్యక్తి ఇక్కడ ఉండటం విచారకరమన్నారు. కేవలం రాజకీయం కోసమే ఇదంతా చేస్తున్నాడు తప్ప ప్రజలపై ప్రేమతో కాదు అని, ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ మగ్బూల్, జహీర్ ఆలీ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, షౌకత్ అలీ, తాజ్ ఉద్దీన్, బిచ్చాల తిరుమల రావు, మద్దినేని వెంకటరమణ, డొకుపర్తి సుబ్బరావు పాల్గొన్నారు.

రేపు సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం

నవతెలంగాణ-వైరాటౌన్

సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం నవంబర్ 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు వైరా పట్టణంలోని మధు విద్యాలయం నందు జరుగుతుందని సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ ఇన్చార్జి భుక్యా వీరభద్రం తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర సుధాకర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. వైరా నియోజకవర్గం పరిధిలోని వైరా, ఏన్కూర్, కొణిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు మండలాలకు చెందిన మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

'సండ్ర'కు ఘన స్వాగతం

నవతెలంగాణ- పెనుబల్లి



సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెనుబల్లి మండలం రాగా గ్రామ గ్రామాన ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సభలో సండ్ర మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంగా భావించి, పార్టీలకతీతంగా సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని తెలిపారు. నాలుగో సారి కూడా ఎమ్మెల్యేగా కొనసాగి ప్రజా సేవ చేసుకునేందుకు ఓట్లు వేసి తనను బలపరచాలని కోరారు. కెసిఆర్ ఇచ్చిన సహకారంతో గ్రామాల్లో మట్టి రోడ్డు లేకుండా సిసి రోడ్లను పూర్తి చేసే అవకాశం లభించింది అన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కుంట, కరాలపాడు, తాళ్లపెంట, గంగదేవిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని బంజర్‌లో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అలేఖ్య వినీల్, నాయకులు కనగాల వెంకట్రావు, కొప్పుల గోవిందరావు, నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, మందడపు అశోక్‌కుమార్, కొత్తగుండ్ల అప్పారావు, చెక్కిలాల లక్ష్మణరావు, లగడపాటి శ్రీను, చెలి కానీ నీలాద్రి బాబు, ఎడ్ల సుబ్బారావు, భూక్య ప్రసాద్, తావు నాయక్, కనగాల సురేష్ బాబు, తాళ్లూరు శేఖర్ రావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార రథానికి సండ్ర పూజలు

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య తాను ఎన్నికల ప్రచారం ఏర్పాటు చేసుకున్న ప్రచార రథాన్ని స్థానిక హనుమాన్‌నగర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు జరిపారు. శుభాలు కోరుతూ, అశుభాలు రానియొద్దంటూ రథం ముందు గుమ్మడికాయను పగలకొట్టారు. నాలుగోసారి విజయం సిద్ధించాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, అద్దంకి అనిల్, నాయకులు దొడ్డా శంకరరావు, ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, నరుకుళ్ల శ్రీను, నడ్డి ఆనందరావు, అమరవరపు కృష్ణారావు, మేకల నరసింహారావు, మరికంటి శ్రీను, బెల్లంకొండ రాము, గాదె సురేశ్, అద్దాల మీరా పాల్గొన్నారు.

దళితబంధు పదాన్ని ఉచ్ఛరించే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- ఎన్నికలవగానే దళితబంధు షురూ అవుద్ది
- సత్తుపల్లి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా
- రెండో విడత ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర



నవతెలంగాణ-సత్తుపల్లి

దళితబందు పదాన్ని ఉచ్చరించే అర్హత కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య తెగేసి చెప్పారు. శుక్రవారం కొత్తగా ఏర్పాటు చేసుకున్న ఎన్నికల రథాన్ని శుక్రవారం సత్తుపల్లి మండలం రామానగరం నుంచి సండ్ర తన ఎన్నికల రెండో విడత ప్రచారాన్ని ప్రారంభించారు.

దళితబంధు పథకాన్ని ఎన్నికల కోసం తీసుకురాలేదని, దళిత జనోద్ధరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారే కాని మరొకటి లేదన్నారు. ప్రయోగాత్మకంగా హుజురాబాద్‌లో మొదలైన దళితబంధు అక్కడి 100శాతం పూర్తి కాగానే దానిని సత్తుపల్లికి కేసీఆర్ విస్తరింపచేశారన్నారు. సత్తుపల్లి అభివృద్ధే ధ్యేయంగా పనిచేశానని, మున్ముందు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. 15 యేండ్లుగా నా పని విధానం మీ అందరికి తెలుసన్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ మీలో ఒకడిగా సేవలందించానన్నారు. మూడుసార్లు ప్రజల ఆశీర్వాద బలంతో సేవలందించిన నాకు నాలుగోసారి కూడా సేవలందించే భాగ్యాన్ని అందించాలని సండ్ర ప్రజలను కోరారు. ఎన్నికలప్పుడు వచ్చే నాయకులు కావాల్నా లేక మీ మధ్యనే ఉంటే మీ కుటుంబ సభ్యుల్లో ఒకడిగా ఉండే నన్ను ఆశీర్వదిస్తారో విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేయాలన్నారు.

రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి జరిగింది...

ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక మంత్రి కేటీఆర్ సంపూర్ణ సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 1000కోట్ల అభివృద్ధి జరిగిందని సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. వచ్చే సంక్రాంతి నుంచి పేదింటి మహిళలకు రూ. 3వేలు, తెల్లకార్డున్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రూ. 400లకే గ్యాస్‌బండ, 30లక్షల కుటుంబాలకు ఎల్ఐసీ ద్వారా బీమా, 90లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా ఇలా అనేక జనరంజక పథకాలు ఎన్నికలవగానే మొదలవుతాయని సండ్ర తెలిపారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో నాలుగోసారి ఎమ్మెల్యేగా నన్ను, మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదిస్తూ జనరంజక పాలన అందించే అవకాశం కల్పించాల్సిందిగా సండ్ర కోరారు. 9న నామివేషన్ నామినేషన్ ప్రక్రియ ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలను సాదరంగా ఆహ్వానం పలుకుతున్నానని సండ్ర తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దొడ్డా హైమవతి శంకరరావు, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, నాయకులు దొడ్డా శంకరరావు, ఎస్కే రఫీ, మోటపోతుల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కామా శ్యాంసన్, నడ్డి ఆనందరావు, మరికంటి శ్రీను, మేకల నరసింహారావు, సర్పంచ్ వేల్పుల కళావతి, ఉప సర్పంచ్ మోటపోతుల పుష్ప, బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి వినుకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ధ్యేయం

ఆరు గ్యారంటీలతో మీ ముందుకు శీనన్న...

గడపగడపకు ప్రచారంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



పేదలందరి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా శుక్రవారం తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురంలో ప్రసాద్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి తన అన్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చాలా మేరకు గుడిసెలు ఉండటాన్ని చూసి చలించి పోయారు. గడిచిన తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అంటూ మభ్య పెట్టి ప్రజలను మోసం చేసిందని ఈ సందర్భంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి పేదల అభివృద్ధికి ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, స్థానిక సర్పంచ్ యాకమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించుకోవాలి

9న పాలేరు అసెంబ్లీకి నామినేషన్ : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఈనెల 9న సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ వేయనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. కార్యకర్తలు పార్టీ నాయకులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున కదిలిరావాలని కోరారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పద్మనాభుల పుల్లయ్య భవనంలో ముఖ్య కార్యకర్త సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి పప్పులు ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొమ్ము శ్రీను మాట్లాడుతూ కమ్యూనిస్టు అభ్యర్థులను ఆశీర్వదించాలని, కమ్యూనిస్టులే పేదవారి సంక్షేమాన్ని కోరుకుంటారని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవకాశ రాజకీయాల కోసం కోట్లాది రూపాయలను ప్రజలకు ఎరవేసి ఓట్లు దండుకునేందుకు కుట్ర పన్నుతున్నారని, దీని ద్వారా ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు పద్మనాభుల సుధాకర్, నాగటి సురేష్, దొండేటి నిర్మలరావు, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, రామన బోయిన, రవి, పిట్టల పాపారావు, చామకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



తుమ్మల నామినేషన్ దాఖలు

నవతెలంగాణ- ఖమ్మం

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేశానని ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని నామినేషన్ దాఖలు అనంతరం మీడియాతో మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే ఆశీస్సులతో ఖమ్మం అభ్యర్థిగా నామినేషన్ వేశానని అన్నారు. ఆధునిక ఖమ్మం రూపశిల్పిగా ఖమ్మం ప్రజానీకం ఆకాంక్షల కోసం పనిచేస్తున్నానని తెలిపారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి సోనియా గాంధీ రుణం తీర్చుకుకుందామని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలుతో తెలంగాణ భవిష్యత్ ఉందని తెలిపారు. రాష్ట్రంలో నిరంకుశ అవినీతి అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా ఖమ్మంతో పాటు యావత్ తెలంగాణ ప్రజానీకం చారిత్రక తీర్పు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు సాదు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌంట్ డౌన్ స్టార్ట్...!



- సర్వత్ర ఎలక్షన్ ఫీవర్ • ఇక నామినేషన్ల పర్వం • ముహూర్తం కోసం వెయిటింగ్
- ఎన్నికల ప్రక్రియ షురూ • ఓటర్ల ప్రసన్నంకై పరుగులు • జిల్లాపై అధికారుల డేగ కన్ను

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నికల కౌంట్ డౌన్ ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఇక జిల్లావ్యాప్తంగా ఎన్నికల ఫీవర్ నెలకొంది. నామినేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తొలిరోజు మూడు నామినేషన్లు నమోదయ్యాయి. ఈనెల 10వ తేదీ నామినేషన్ల ముగింపు గడువు కావటంతో మంచి ముహూర్తాలలో నామినేషన్లు వేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో తొమ్మిది లక్షలకుపైగా ఓటర్లు ఉండటంతో ఓటు హక్కు వినియోగంపై అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని స్థాయిల్లో ఉన్న ఎలక్షన్ అధికారులు అప్రమత్తమై ఆ దిశగా గట్టినిగా ఉంచారు.

సర్వత్ర ఎలక్షన్ ఫీవర్

జిల్లావ్యాప్తంగా ఎన్నికల కొలహాలు నెలకొంది. ఇక నామినేషన్ల సర్వం కూడా ప్రారంభం కావడంతో సాధారణ ఎన్నికల్లో తలపడాలని భావిస్తున్న అభ్యర్థులు ఆ దిశగా తమ ఏర్పాటు చేసుకుంటున్నారు. నవంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల గడువుంది. ఆయా తేదీల మధ్య మంచి రోజుల కోసమై అభ్యర్థులు తమ తమ జాతకాలను బట్టి నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. నవంబర్ 4,7,8,9 తేదీలలో మంచి ముహూర్తాలు ఉండటంతో... ఆయా తేదీల్లో భారీగా నామినేషన్లు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. తమ తమ భారీ అనుచర గణం, కార్యకర్తలతో తరలివచ్చి భారీ హంగామాతో నామినేషన్ వేసేందుకు పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు అందుకు సంబంధించిన రంగం సిద్ధం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో రాజకీయ వేడి తీవ్రతరమైన నేపథ్యంలో... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా ఈసారి ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి.

ఎన్నికల ప్రక్రియ షురూ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు, పినపాక, అశ్వరావుపేట తదితర నియోజకవర్గాల్లో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు తగు ప్రణాళికలు రూపొందించుకొని ఆ దిశగా అమలు చేస్తున్నారు. జిల్లాలో 9,45,094 మంది ఓటర్లు ఈసారి తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 4,61,315 మంది ఓటర్లు పురుషులు కాగా,4,83,741 మంది ఓటర్లు మహిళలు. పురుషుల కంటే మహిళా ఓటర్లే జిల్లాలో అధికంగా ఉండటం గమనార్హం. మొత్తం జిల్లాలో 1095 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 208 తీవ్రవాద సమస్యల పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. 12 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఈ సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 5,288 మంది సిబ్బందిని నియమించారు

ఓటర్ల ప్రసన్నంకై అభ్యర్థుల పరుగులు

ఈనెల 10వ తేదీ వరకు నామినేషన్ల గడువు ఉన్న నేపథ్యంలో ఆయా పార్టీల తరపున బరిలో నిలిచే అభ్యర్థులు ఓవైపు నామినేషన్లకు సంబంధించిన పత్రాల ఏర్పాటు చేసుకుంటూనే మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు గడపగడపకు పయనం కడుతున్నారు. ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సోషల్ మీడియాలో పోస్టర్లు పెద్ద ఎత్తున చక్కర్లు కొడుతున్నాయి. ఒకరిపై మరొకరు కొన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలుపు పొందాలని కొందరు అభ్యర్థులు అందుకు కావలసిన సామ,దాన, దండోపాయాలను ఎంచుకుంటున్నారు. ఎత్తులు పై ఎత్తులు వేస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. తమకు కలిసి వచ్చే అంశాలను ఓటర్ల ముందు ప్రదర్శిస్తున్నారు. అలిగిన నేతలను వివిధ మార్గాల్లో దారిలోకి తెచ్చుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రాజకీయం రసకందాయంలో పడింది. నువ్వా...? నేనా...? అనే రీతిలో ఆయా అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. జరుగుతున్న పరిణామాలను ఓటర్లు మాత్రం నిశ్శబ్దంగా ఆలకిస్తున్నారు. తమకు అన్యాయం చేసిన నేతలపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఓటు హక్కు వినియోగంకై తహతహలాడుతున్నారు.

శాసనసభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా
- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఏర్పాట్లు
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వెల్లడి



నవతెలంగాణ-పాల్వంచ

శాసనసభకు ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రకియాంక అల తెలిపారు. శుక్రవారం శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. విడుదలపై ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ వేసేందుకు ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకమేరకు అన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నామినేషన్లు దాఖలు చేయుటకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు సమయం కేటాయించినట్లు చెప్పారు. ఐదవ తేదీ ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్ వేసేందుకు అవకాశం లేదని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం నందు అశ్వరావుపేట కు అశ్వరావుపేట తహసిల్దార్ కార్యాలయం ఇల్లందుకు ఇల్లందు తహసిల్దార్ కార్యాలయంలో పినపాకకు మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో భద్రాచలంకు భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలోనూ నామినేషన్ స్వీకరిస్తామని చెప్పారు. ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు సంబంధించి అన్ని ఫారాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నామినేషన్ ప్రక్రియ పై అవగాహన కల్పనకు ప్రత్యేక హెల్ప్ డెస్కు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. 2880 సమస్య ఉన్న పోలింగ్ కేంద్రాలు 12 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని శాంతిభద్రకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు పరిష్కా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ మంచినీరు వీల్ చైర్లు ర్యాంపులు వాటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో వచ్చిన తదుపరి నుండి ఇప్పటివరకు 2,54,61,291 నగదు 32,417 లీటర్ల మద్యం 2059 కేజీల డ్రగ్స్ 2,635 గ్రాముల వెండి ఫ్రీ బిస్ సి జెడ్ ఐటమ్స్ 5,534 మొత్తం4,81,70,963 విలువ గల సీజ్ చేసినట్లు చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలు స్వేచ్ఛగా తన ఓటు హక్కుకు వినియోగించుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజరు

నవతెలంగాణ-అశ్వాపురం

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధికారులు పెద్ద ఎత్తున గైర్హాజరయ్యారు. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు వారి వారి నివేదికలతో హాజరు కాకపోవడంతో సభ పూర్తిగా నిర్వీర్యమైంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రస్తావన లేకుండా చేస్తున్న ఈ సమావేశాలు ఎందుకని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నామినేషన్‌ల స్వీకరణకు నోటిఫికేషన్ విడుదల

- ఎన్నికల కార్యాలయం వద్ద భారీ బందోబస్తు
- ఈఆర్ఓ, అదనపు కలెక్టర్ రాంబాబు



నవతెలంగాణ-అశ్వారావుపేట

అశ్వారావుపేట శాసనసభ ఎన్నికల పోటీలకు నామినేషన్ స్వీకరణ నోటిఫికేషన్‌ను ఈ నియోజక వర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు శుక్రవారం ఉదయం 11 విడుదల చేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నోటిఫికేషన్ అమల్లోకి వస్తుందని అన్నారు. శుక్రవారం (03-11-23) తేదీ నుండి వచ్చే శుక్రవారం(10-11-23) వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరిస్తామని తెలిపారు. అభ్యర్థులు మీ మీ నామినేషన్‌లు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జిల్లా వారికి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అశ్వారావుపేట తాహశీల్ధార్ నామినేషన్ ప్రతులు అందచేయవచ్చునని అన్నారు. నామినేషన్ దరఖాస్తులు కూడా ఈ కార్యాలయంలో లభ్యం అవుతాయని తెలిపారు. 13వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి దరఖాస్తు పరిశీలన (స్క్రూట్నీ) జరుగుతుంది అన్నారు. 15న బుధవారం సాయంత్రం 3 లోపు నామినేషన్ (అభ్యర్థిత్వం) ఉపసంహరణ చేసుకోవచ్చు అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించ బడటంతో పోలింగ్ సమయం కుదించడం అయిందని అన్నారు. 30వ తేదీన గురువారం ఉదయం 7 గంటలు నుండి సాయంత్రం 04 గంటల వరకు పోలింగ్ జరుగును అన్నారు.

నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి :

అశ్వారావుపేట రెవిన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉదయం11 గంటల నుండి మ.3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు వుండగా నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థి సహా ఐదుగురికి మాత్రమే అనుమతిస్తారు. పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసి కేంద్ర బలగాలు సహా పోలీసులు పహారాబు కాస్తున్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి మూడు వాహనాలకు మాత్రమే లోనికి అనుమతి ఇస్తారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రచారం

నవతెలంగాణ-ఇల్లందు

సీ యాఫ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇల్లందులో కళాజాతవారిచే ఓటరు ఉత్తేజ పరుచుటకు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని, నిజాయితీగా ఓటును వేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం తాసిల్దార్ ఇమ్మానుయేల్, ఇల్లందు ఎంపీడీవో బాలరాజు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసి

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాచలం పట్టణానికి చెందిన మండా వెంకటేశ్వరరావు జిల్లా జడ్జిగా నియమితులయ్యారు. ఈ పేరు భద్రాచలం వాసులకు సుపరిచితం. ఖమ్మం మానేరు కాలేజీలో లా పూర్తి చేసి గోల్డ్ మెడల్ ఇన్ లా, టాపర్ ఆఫ్ ది యూనివర్సిటీగా నిలిచి భద్రాచలానికి వన్నె తెచ్చారు. ఆయన ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వరంగల్ విధులు నిర్వహిస్తూ జిల్లా జడ్జిగా నియమితులు కావడం గమనార్హం. ఇది భద్రాచలం వాసులకు ఎంతో శుభ పరిణామం. సత్యనారాయణ-నాగమణి దంపతులకు జన్మించిన ఆయనను చిన్ననాటి నుంచి తల్లిదండ్రులు కష్టపడి చదివించి పెద్ద చేసి సమాజానికి ఏదైనా మంచి చేయాలని ఈ విధంగా తీర్చిదిద్దారు. జిల్లా జడ్జిగా ఎంపికైనందుకు గాను భద్రాచలం బార్ అసోసియేషన్, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

స్వతంత్ర అభ్యర్థి వెంకట ముత్యాన్ని బలపరచండి

నవతెలంగాణ-చంద్రుగొండ



అశ్వారావు పేట నియోజకవర్గ నాయకపోడు సేవా సంఘం తరపు స్వతంత్ర అభ్యర్థి, చిట్టితల్లి సేవా సమితి వ్యవస్థాపకుడు మనుగొండ వెంకట ముత్యంను అమూల్యమైన ఓటుతో బలపరచాలని, ఆ సంఘం బాధ్యులు భేతి సోమయ్య ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండలంలో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. గానుగపాడు మాజీ సొసైటీ చైర్మెన్ ఇంజం గోపాల రావు కుమారుడు మహేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ ప్రచారంలో సంఘం బాధ్యులు కాసిని మంగరాజు, రాజినీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బల్క్ ఎస్ఎంఎస్, ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్

- ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తీసుకోవాలి
- డీపీఆర్ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-పాల్వంచ



సర్వీస్ ప్రొవైడర్లు సెల్ కంపెనీలు బల్క్ ఎస్ఎంఎస్ కానీ ఐవీఆర్ఎస్ ద్వారా చేయు ఫోన్స్ ఫోన్ కాల్స్‌గాని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ముందస్తు ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తీసుకోవాలని డిపిఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని డీపీఆర్ఓ కార్యాలయంలో సర్వీస్ కంపెనీ అధికారులతో బల్క్ ఎస్ఎంఎస్‌లు, ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముందస్తు అనుమతి లేకుండా బల్క్ ఎస్ఎంఎస్‌లు కానీ ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్ చేయడానికి కానీ అనుమతి లేదని, ముందస్తు అనుమతి తీసుకున్న తదుపరి మాత్రమే ఫోన్ కాల్స్ కానీ బల్క్ ఎస్ ఎంఎస్ లు పంపడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. సిటీ కేబుల్ కేబుల్ లో ప్రసారమయ్యే ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ఎంసీఎంసీ కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి కార్యాలయం నుండి నరేన్, సోషల్ మీడియా కమిటీ సభ్యులు దిలీప్, బిఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ సక్కు, సూపరిన్టెండ్ శివరాంజీ, జియా నుండి బండి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-అశ్వాపురం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జగ్గారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఎలా ఉన్నాయి. మిట్టగూడెం గ్రామానికి చెందిన వేమిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి అనే భారజల కర్మగార రిటైర్డ్ ఉద్యోగి తన టీవీఎస్ వాహనంపై అశ్వాపురం నుండి మిట్టగూడెం వెళుతుండగా అదే సమయంలో కొత్తగూడెం నుండి మణుగూరు వైపు వెళుతున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికి అక్కడే మృతి చెందాడు. అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివాసీల ఆరోగ్య రహస్యం... దంపుడు బియ్యం

- **ఆధునిక కాలంలో కూడా తప్పని రోకలి పోటు**
- **అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి గ్రామాలు**



నవతెలంగాణ-చర్ల

అత్యంత బలసాలుగా, ఆరోగ్యంగా ఉండే ఆదివాసీల ఆరోగ్య రహస్యం దంపుడు బియ్యం అని చెప్పవచ్చు. ఆదివాసీలు చిన్ననాటి నుండి మిల్లులలో ఆడిన బియ్యాన్ని తినకుండా కేవలం తమ తమ ఇండ్లలో దంచుకున్న బియ్యాన్ని తినడం వలన వారు పుష్టిగా ఉండడంతో పాటు ఎంతో ఆరోగ్యంగా ఉంటారు. ఆదివాసీలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండి ఎటువంటి రుగ్మతలకు వారు లోను కాకుండా ఉంటారు. దంపుడు బియ్యంతో పాటు వారు శారీరక శ్రమ ఎక్కువగా పడటం వలన బలిష్టంగా ఉంటారు. వారు పండించే పంటలపై సేంద్రియ ఎరువుల ప్రభావం అధికంగా ఉంటుంది. కీటక నాసినిని ఉపయోగించకపోవడం వలన వారు పండించే కూరగాయలు సైతం ఎంతో ఆరోగ్యకరంగా ఉంటాయి. దండకారణ్యంలో దొరికే తునికి పండ్లు, సీతాఫలం, మురళి పండ్లు, పాల పండ్లతో సహా అనేక ఫలాలు తినడం వలన వారికి ఆయుర్వేదిక్ గుణాలతో కూడిన విటమిన్స్ సమృద్ధిగా శరీరంలోకి లభించడం వలన వారు ఎంతో పుష్టిగా ఉంటారు.

ఆధునిక కాలంలో కూడా తప్పని రోకలి పోటు

చంద్రుడి పై కాలు మోపుతున్న తరుణంలో దేశం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలో కూడా మార్ముల ఆదివాసి గ్రామాలలో రోకలి పోటు తపటం లేదని పలువురు ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. వేల కోట్లు ఖర్చుపెట్టి ఆదివాసీల అభివృద్ధి కోసం ఐటీడీఏలు పనిచేస్తున్న ఆదివాసీలు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంటున్నారని పలువురు అధైర్య పడుతున్నారు. ఆదివాసీల పురోగతి కోసం ప్రభుత్వాలు పాలకులు ఏమాత్రం ఆత్మ శుద్ధితో పనిచేస్తున్నారని ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఓట్లు వచ్చినప్పుడే ఆదివాసీలపై చవితి తల్లి ప్రేమను చూపించే బూర్జవ పార్టీలు ఆదివాసీల పురోగతికి ఏ పాటి ప్రణాళికలు రూపొందించారో ఆయా పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పరిశీలన చేసుకోవాలని ఆదివాసీలు కోరుతున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న చెన్నాపురం, ఎర్రంపాడు, బత్తెనపల్లి, కొండేవాయ, బూరుగుపాడుతో పాటు సుమారు 21 ఆదివాసి గ్రామాలలో సరైన వసతులు లేక ఆదివాసీలు నానా అవస్థలు పడుతున్నారు. ఓటు బ్యాంకు ఆశించి బూర్జవ పార్టీలు వారి ఓట్లకు ఇస్తున్న ప్రాధాన్యత వారి సమస్యలపై కూడా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఎన్నికల నియమావళి పాటించకపోతే చర్యలు

- **తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్**

నవతెలంగాణ-పినపాక



ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అందరూ ఎన్నికల నియమావళి పాటించాలని, లేకపోతే చట్టప్రకారం చర్యలుంటాయని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ అధికారికంగా షెడ్యుల్ ప్రకటించిందని, ఈనెల 30న పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించబడుతాయని తెలిపారు. రాజకీయ పార్టీల అనుమతి లేకుండా ర్యాలీలు, ఇతర సమావేశాలు నిర్వహించవద్దని సూచించారు. సువిధ యాప్ ద్వారా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రూ.50 వేలకు మించి తీసుకెళ్తే అందుకు సంబంధించిన వివరాలను చూపించాల్సి ఉంటుందన్నారు. అనుమతి లేకుండా గోడలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని, ప్రభుత్వ స్థలాల వద్ద ప్రచారం చేయవద్దని సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రమేష్, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్లు బాలకృష్ణ, వీరభద్రం, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ఆదివాసుల హక్కులకై కొమరం భీం పోరాటాలు చరిత్రాత్మకం'

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



భారత దేశంలో ఆదివాసుల హక్కులకై జరిగిన కొమరం భీం పోరాటాలు చరిత్రాత్మకమైనవని ఏఈడబ్ల్యూసీఏ జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు, బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఆదివాసీ నాయకులు, ఉపాధ్యాయులు కొమరం రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో వారు కొమరం భీమ్ 83వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఆదివాసీ మండల అధ్యక్షుడు పాయం రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివాసీలపై నైజాం నవాబు సాగించిన దోపిడి, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచి పోయారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యర్రయ్య, వసంతరావు, జోగయ్య, కల్తి వసంతరావు, వెంకన్న, ముని, రవీందర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావు గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం లక్ష్మీ నగరం మండల పార్టీ కార్యాలయంలో పార్టీ బూత్ కమిటీ సమావేశం మండలకార్యదర్శి కణితి రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ప్రతి ఇంటికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలియ చేస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం నిర్వహించాలన్నారు. స్థానికుడు ప్రజా వైద్యుడు తెల్లం వెంకట్రావు గెలుపుతోనే మన ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ రేసు లక్ష్మీ, జడ్పిటిసి తెల్లం సీతమ్మ, పార్టీ మండల అధికార ప్రతినిధి ఎండి జానిపాషా, పార్టీ ఉపాధ్యక్షులు తునికి కామేష్, అపక వీర్రాజు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు ఇర్పా చంటి, సర్పంచులు కాటేబోయిన వెంకటేశ్వర్లు, సోడే కొండయ్య, తెల్లం రామకృష్ణ, సరియం సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

ఓటు ద్వారా కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

త్యాగ ఫలితమే పోడుపట్టాలు

అమరవీరుల సభల కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

నవతెలంగాణ-ఇల్లందు

ఓటు వజ్రాయుధమని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు ద్వారా కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ నవంబర్ మొదటి వారంలో అమరవీరుల సభలు గ్రామ గ్రామాన జరపాలనే పిలుపులో భాగంగా శుక్రవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళులర్పించారు. కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న పగడాల వెంకన్న స్తూపం వద్ద పట్టణ కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ పాల్గొని మాట్లాడారు. ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. వారి త్యాగాల ఫలితమే నేడు కెసిఆర్ ప్రభుత్వం కొంతమందికి మాత్రమే పోడు పట్టాలిచ్చి చేతులు దులుపుకుందన్నారు. ఈ ఎన్నికల్లో ఇట్లాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, పథ్వి, శేషన్న, కే.వీరన్న, పిల్లి మల్లేష్, కొత్తపల్లి రఘు, మాలోత్ బాస్, సదా, పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి షెడ్యూల్ ప్రకటన

నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం 111(షెడ్యూల్ తెగలు) రిటర్నింగ్ అధికారి జె.కాశయ్య శుక్రవారం ఉదయం 10 గంటలకుఎన్నికల ప్రకటన జారీ చేశారు. తెలంగాణ ఎన్నికల నియమావళి షెడ్యూల్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉంచారు.



తొలి రోజు తొలి నామినేషన్ దాఖలు

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పోలెబొయిన రవి

నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు ఎస్టీ నియోజవర్గం 111 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి శుక్రవారం నోటిఫికేషన్ వెలువడింది. ఈ సందర్భంగా నియోజవర్గంలో తొలి నామినేషన్ దాఖలు అయింది. యూసీసీఆర్ఐఎంఎల్ అభ్యర్థిగా పోలెబొయిన రవి రిటర్నింగ్ అధికారికి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కామేపల్లి మండలం అడవి మద్దిలపల్లి గ్రామం నివాసి, తండ్రి బక్కయ్య, వృత్తి వ్యవసాయం.

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా సంఘం రాఘవులు

నవతెలంగాణ-చంద్రుగొండ

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా సంగొండి రాఘవులు నియమిస్తున్నట్లు శుక్రవారం తెలంగాణ పార్లమెంటు పక్ష నేత ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో మెచ్చా నాగేశ్వరావు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.



ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

నవతెలంగాణ-చంద్రుగొండ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యన్నపాలెం లక్ష్యా గార్డెన్స్‌లో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత వైస్ ఎంపీపీ నరకుల్ల సత్యనారాయణకు గులాబి కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట అభ్యర్థి, ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు గెలుపుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని, యువత ప్రచారాన్ని ఉధృతలుగించాలన్నారు. కెసిఆర్ పాలనలో పోడు భూముల సమస్య తీరిందని, పదేళ్ల పాలనలో ప్రతి ఇంటికి ఏదో రూపంలో సంక్షేమ పథకాలు చేరాయన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు దారా బాబు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, సీనియర్ నాయకులు మేడ మోహన్ రావు, మండల నాయకులు భూపతి రమేష్, మద్దిరాల చిన్న పిచ్చయ్య ,కొదుమూరు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతోగు గ్రామాన్ని సందర్శించిన డీపీఓ

ఆళ్ళపల్లి : ఆళ్లపల్లి మండలంలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన దొంగతోగు గ్రామాన్ని శుక్రవారం ద్విచక్ర వాహనంపై జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మి రమాకాంత్ ఆకస్మికంగా సందర్శించారు. దానితో పాటు ఆళ్ళపల్లి, మర్కోడు, పాతూరు, రాఘవాపురం, రామానుజగూడం గ్రామ పంచాయతీలలో విస్తతంగా పర్యటించి, ఆయా జీపీ కార్యాలయాల్లోని రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీల ద్వారా చేపడుతున్నటువంటి కార్యక్రమాలను, నూతన జీపీ భవనాలను, పారిశుద్ధ్య కార్యక్రమాలను, డంపింగ్ షెడ్లు, స్మశాన వాటికలు, నర్సరీలను పరిశీలించారు. అనంతరం డీపీఓ స్థానిక ఎంపీడీవో రామారావు, ఎంపీఓ శ్రీనివాసరావులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఆయా జీపీల పంచాయతీ కార్యదర్శులు ఆర్.ప్రవీణ్, తాటి నాగరాజు, కొర్సా అన్వేష్, ధరావత్ రాజా, ఈశ్వర్ వెంకటేశ్, రమేష్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి

దుమ్ముగూడెం : స్వాతంత్ర్యన్ని తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకకాలంలో పంట రుణ మాఫీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా చైర్మెన్ కనుబుద్ది దేవా అన్నారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను గడప గడపకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కే.లక్ష్మీపురం గ్రామంలో ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచార నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులకు తాజా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట గ్రామ పంచాయితీ సర్పంచ్ కొర్స అశ్విని, ఉప సర్పంచ్ కుర్సం శేఖర్, పెద్దకమలాపురం గ్రామపంచాయితీ సర్పంచ్ కొమరం బాలరాజు, నారాయణరావుపేట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొమరం వెంకటేష్, పలు గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు కొమరం చిన్నబి, కుసిని సురేష్, కుసిని అన్నపూర్ణ తో పాటు వివిధ పార్టీల కు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ప్రజా ప్రతినిధులుగా తమకు సరైన గౌరవం దక్కకపోవడం వలన తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, నాయకులు శోభన్‌బాబు తదితరులు ఉన్నారు.

వామపక్షాల ఆవశ్యకతను చాటి చెబుదాం

* గెలుపోటములకు వామపక్షాల ఓట్లే కీలకం

నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజకవర్గంలో ప్రతి పల్లె, ప్రతి పంచాయతీలో విద్యుత్, తాగునీరు, సాగునీరు, రహదారుల అభివృద్ధి జరిగాయి అంటే వామపక్షాల పాత్ర ఎనలేనిది. వామపక్షాల నాయకుల త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు ఆధునిక అభివృద్ధిని అనుభవిస్తున్నారు. బోడె పూడి నగర్, ముత్యాలమ్మ నగర్, లంకమల్లారం (బ్రహ్మంగారి గుట్ట) తదితర గ్రామాలు గ్రామాలలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో సీపీఐ(ఎం) కీలక పాత్ర పోషించింది. ఆనాటి శాసనసభ్యుల బోడేపూడి వెంకటేశ్వరరావు, ఇతర శాసనసభ్యుల సహకారంతో ఇంటి స్థలాలు సాధించింది. ఇంటి స్థలాల కోసం జైలు జీవితాలను సైతం గడిపిన సంఘటనలు అనేకం ఉన్నాయి. పగిడేరు పంచాయతీకి రహదారి లేని కాలంలో వెన్నమల్ల జార్జి, పులి సోమనరసయ్య, పులి కొమరయ్య, తాటి ముసలయ్య ఎందరో మహనీయులు రహదారుల కోసం పోరాటాలు నిర్వహించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. మణుగూరు మొదటి ఎంపీపీ పాయం నరసింహారావు సహకారంతో రామానుజవరం నుండి గొల్ల కొత్తూరు వరకు సాంబాయిగూడెం నుండి మోట్లగూడెం నుండి రహదారులకు ఫారెస్ట్ అధికారులు అనుమతులు నిరాకరించారు. ఫారెస్ట్ చట్టాలను వ్యతిరేకించారు. రహదారుల కోసం పోరాటాలు నిర్వహించారు. అధికారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి జైలు జీవితాలను అనుభవించారు. రహదారులు సాధించారు. విద్యుత్ కూడా సాధించారు. వాగులు, వంకలు, చలిమలు, చెరువులలో నీరు తాగే రోజులలో మండలంలోని గ్రామాలలో చేతిపంపులు వేయించిన ఘనత సీపీఐ(ఎం) పార్టీదే. ప్రస్తుతం శాంతినగర్ గ్రామంలో కందుకూరి యాకోబు ఇంటి వద్ద ఉన్న నేటి






బోరు మంచినీటిని ఊరందరూ వాడుతున్నారు. ఆ మంచినీరు బోరు పార్టీ వేయించినదే. సమితి సింగారం గ్రామపంచాయతీలో ఇంటింటికి ప్రజలకు సింగరేణి సహకారంతో గోదావరి నీరు పార్టీ ఆధ్వర్యంలో సాధించిన ఘనత కామ్రేడ్ వెన్నమల్ల జార్జికే దక్కుతుంది. మణుగూరు బస్ డిపో పక్కన ఉన్న డిగ్రీ, జూనియర్ కళాశాలలకు స్థలాలు కేటాయింపులో ఆనాటి విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష పార్టీల పోరాటాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 9 మంది వామపక్ష శాసనసభ్యులు, కామ్రేడ్ బోడెపూడి వెంకటేశ్వరరావు, పువ్వాడ నాగేశ్వరరావు, శాసనసభ్యుల కృషి ఫలితంగానే స్థలం కేటాయింపు కాలేజీ కళాశాల ఏర్పాటు జరిగింది. ఇలా పినపాక నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఎర్రజెండా పోరాటాల ఆనవాళ్లు కనపడుతూనే ఉంటాయి. అధికార ప్రతిపక్ష పార్టీలు కండువాలు కప్పుతున్నారే తప్ప తమ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పలేకపోతున్నారు. 2023 సాధారణ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం గెలుపోటములను నిర్ణయించేది వామపక్షాల ఓట్లు కీలకం పినపాక నియోజకవర్గంలో ఏడు మండలాలు గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల్లో అధిక శాతం స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నుండి గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన వారే పారిశ్రామిక కేంద్రాలైన మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలలో కార్మిక యూనియన్ల ప్రభావం అధికంగా ఉంటుంది. 2014 శాసనసభ ఎన్నికల్లో సీపీఐ పార్టీ 19,315 ఓట్లను సాధించింది. వైయస్సార్సీపి అభ్యర్థిగా పాయం వెంకటేశ్వర్లు సీపీఐ(ఎం) మద్దతుతో 42,475 ఓట్లు సాధించారు. 1962లో ఉమ్మడి కమ్యూనిస్టు అభ్యర్థిగా కంగాల బుచ్చయ్య 1983లో ఊకే అబ్బయ్య 1989-1994 కుంజా బిక్షం, 2004లో పాయం వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగా గెలిచారు. సోడే రామయ్య, మీడియం బాబూరావు భద్రాచలం పార్లమెంటు నుండి వామపక్ష అభ్యర్థులుగా గెలుపొందారు. 1978లో బూర్గంపాడు పంచాయతీ ఎన్నికల్లో పాకల పాటు వెంకటేశ్వరరావు పెద్దబ్బాయి విజయం సాధించారు. రామంజీవారం పంచాయతీలలో పై చేయిగా సర్పంచులుగా గెలిచారు. పాయం ప్రమీల, బి.అయోధ్య చారి జడ్పీటీసీలుగా గెలుపొందారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారు. మొట్టమొదటి మణుగూరు మండల ఎంపీపీగా సీపీఐ(ఎం) పార్టీ నుండి పాయ నరసింహారావు ప్రాతినిధ్యం వహించారు. అనేక అభివృద్ధికి బాటలు వేశారు. కార్మికుల హక్కులు కాపాడుకోవాలంటే శాసనసభలలో వామపక్షాల పాత్ర ఉండాలి. దేవుడు లేని గుడి ఎలాంటిదో వామపక్షాలు లేని శాసనసభ వృధా అందుకే అండగా ఉందాం కమ్యూనిస్టు పార్టీలను గెలిపించుకుందాం.

నామినేషన్లు షురూ..

* ఖమ్మం జిల్లాలో 5.. భద్రాద్రిలో రెండు దాఖలు
* ఖమ్మంలో పాలేరు, ఖమ్మం.. కొత్తగూడెంలో కొత్తగూడెం, ఇల్లెందు
* తొలిరోజే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నామినేషన్

(మొదటిపేజీ తరువాయి)

కూడా వేయలేదు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లందు స్థానానికి ఒకటి, కొత్తగూడెం నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లాలోని మిగిలిన మూడు అసెంబ్లీ స్థానాలు భద్రాచలం, పినపాక, అశ్వారావుపేటలకు ఎలాంటి నామినేషన్లు దాఖలు చేయలేదు.

తొలిరోజే తుమ్మల నామినేషన్..

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొలిరోజే బోణీ కొట్టారు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున నామినేషన్ వేశారు. ఆయనతోపాటు ఇదే అసెంబ్లీ స్థానానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కాటేపల్లి శైలజ, స్వతంత్ర అభ్యర్థిగా కొంకిమళ్ల సాయికుమార్ నామినేషన్ వేశారు. పాలేరు అసెంబ్లీ స్థానం నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పసుపులేటి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థిగా బుడగజంగం సాయిలు నామినేషన్ వేశారు. ఈనెల 9వ తేదీ శుభ ముహూర్తం ఉండడంతో ఆ రోజున అత్యధికంగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నాయి.

భద్రాద్రి జిల్లా నుంచి మూడు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు నియోజకవర్గాలకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీనిలో ఇల్లందు నుంచి పోలేబోయిన రవి స్వతంత్ర అభ్యర్థిగా, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గుండపనేని సతీష్, ఇమంది ఉదయ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు.

జిల్లాలకు చేరిన ఎన్నికల పరిశీలకులు..

అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో 5 నియోజకవర్గాలకు ఎన్నికల కమిషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు కునాల్ కుమార్, మధిర, వైరా, సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంయుక్తంగా రాజీవ్ కుమార్ సింగ్, ఐఆర్ఎస్ లను ఎన్నికల పరిశీలకులుగా నియమించింది. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు నిఘా బందాలు, అకౌంటింగ్ బందాలతో సమావేశం నిర్వహించి, ఎన్నికల వ్యయ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటుచేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు , స్టాటిక్ సర్వేలెన్సు బందాలు వీడియో సర్వేలెన్సు బందాలు, వీడియో వ్యూయింగ్ బందాలు, అకౌంటింగ్ బందాలు వాటి పనితీరు తదితర అంశాలను జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. సమావేశంలో వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. చట్టంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ. 40 లక్షల వ్యయ పరిమితి వుందన్నారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని, వ్యయ పరిశీలన బందం అభ్యర్థుల వ్యయంపై షాడో రిజిస్టర్లు నిర్వహించాలని అన్నారు. రోజువారీ నిర్వహణపై రిజిస్టర్లు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రతిరోజూ సమర్పించే నివేదికల కాపీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతకుముందు నూతన కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ (ఫిర్యాదు పర్యవేక్షణ కేంద్రాన్ని) ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా లను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ చేస్తున్నట్లు, సత్వర చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు.

బీజేపీలో భగ్గుమన్న అసంతృప్తి జ్వాలలు

* అభ్యర్థి ప్రకటనతోపార్టీ శ్రేణులలో అయోమయం
* రాజీనామా బాటలో సీనియర్ నాయకులు..!

నవతెలంగాణ-బూర్గంపాడు

నియోజకవర్గంలోనే బీజేపీ బలమైన క్యాడర్ కలిగిన బూర్గంపాడు మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటన పార్టీ శ్రేణులను తీవ్ర అయోమయానికి గురి చేసింది.

సీతారామ్ నాయక్‌కు చుక్కెదురు..!

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న భూక్యా సీతారామ్‌నాయక్‌కు ఈసారి చుక్కెదురైయింది. పినపాక నియోజ కవర్గం నుంచి భూక్యా సీతారామ్ నాయక్ తనకు గాని, తన కుమార్తె మోరంపల్లి బంజర గ్రామ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీకు ఎమ్మెల్యే టిక్కెట్టు కావాలని విశ్వప్రయత్నం చేశారు.ఇదిలా ఉండగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారామ్ నాయక్, మోరంపల్లి బంజర గ్రామ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ ఈసారి జరిగే ఎన్నికల్లో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే...!

బీజేపీ మాజీ ఎంపీటీసీ బీజేపీకి రాజీనామా

మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన బీజేపీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు యన్నం వెంకటేశ్వర నాయుడు బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. తన రాజీనామాకు బీజేపీ పినపాక నియోజకవర్గం అభ్యర్థిత్వం కారణమని ఆయన పేర్కొన్నారు.

8న సీపీఐ నామినేషన్

గెలుపుకోసం బూత్ కమిటీలు శ్రమించాలి

జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

నవతెలంగాణ-పాల్వంచ



సీపీఐ గెలుపుకోసం బూత్ కమిటీలు సభ్యులు అనునిత్యం శ్రమించాలని జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. పాల్వంచ సిపిఐ కార్యాలయం, చంద్ర రాజేశ్వరరావు భవన్లో శుక్రవారం జరిగిన పాల్వంచ మండల, పట్టణ బూత్ కమిటీల సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి జనాదరణకు కొదువ లేదని, అనునిత్యం ప్రజల పక్షాన వారి గొంతుకను విపిస్తున్న ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సిపిఐని బలపరుస్తున్నారని, సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలే ఎర్ర జెండాను గెలిపిస్తాయని స్పష్టం చేశారు. మాయ మాటలతో మభ్యపెట్టే కేసీఆర్‌ను, బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ పథకాలన్నీ దగాకోరు పథకాలుగా మారాయన్నారు. 8న నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నామని, ఈ ర్యాలీకి పార్టీ శ్రేణులు, అభిమానులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల, పట్టణ కార్యదర్శులు వీసంశెట్టి .పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి .సాయిబాబు, బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు,శనగరపు శ్రీనివాస్, నరహరి నాగేశ్వరరావు,వనపర్ల జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ప్రారంభించిన మెచ్చా

అడుగడుగునా పార్టీ శ్రేణులు నీరాజనం

నవతెలంగాణ-అశ్వారావుపేట



ఈ నెలలో జరిగే సాధారణ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో శుక్రవారం మెచ్చా నాగేశ్వరరావు అధికారికంగా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా అశ్వారావుపేటలోని గణపతి ఆలయం, కన్యకాపరమేశ్వరి దేవాలయం, మద్ది రావమ్మ గుడిలో పూజాది కార్యక్రమాలు నిర్వహించి, తనకు తిరిగి విజయం ప్రసాదించాలని ఆయన దైవాలను వేడుకున్నారు.

బీఆర్ఎస్ 15 కుటుంబాలు చేరిక : ఎన్నికల ప్రచారం చేపట్టిన బీఆర్ఎస్ అభ్యర్థి అమ్మవారిని దర్శించు కుంటున్న సందర్భంగా దొంతికుంట, మద్ది రావమ్మ సెంటర్‌కు చెందిన 15 కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరందరికీ మెచ్చా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

12 పంచాయతీల్లో ప్రచారం : అనంతరం అశ్వారావుపేట, రామన్నగూడెం, దిబ్బ గూడెం, మల్లాయిగూడెం, పండు వారి గూడెం, కొండ తోగు, అనంతారం, బచ్చువారి గూడెం, నారాయణపురం, వినాయకపురంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైఎస్ ఎంపీపీ చిట్లూరి ఫణీంద్ర, సీనియర్ నాయకులు కొటగిరి సీతారామస్వామి, యూఎస్ ప్రకాశరావు, తాడేపల్లి రవి, సంక ప్రసాద్, మందపాటి రాజమోహన్ రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, జి.వెంకటేశ్వరరావు, చిప్పనపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు మూడే నామినేషన్లు

నవతెలంగాణ-పాల్వంచ

శాసనసభ ఎన్నికల బరిలో నిలిచేందుకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వారిగా తొలిరోజు మూడు నామినేషన్ మాత్రమే వచ్చేయని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. ఇందులో పినపాకలో ఎవరు వేయలేదు. ఇల్లందులో స్వతంత్ర అభ్యర్థి పోలే బోయిన రవి, కొత్తగూడెం స్వతంత్ర అభ్యర్థులుగా గుండపనేని సతీష్, ఇమంది ఉదయ్ కుమార్ అశ్వారావుపేట, భద్రాచలం నిల్‌గా పేర్కొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరులోని కొండాపురం మైన్ మేనేజ్మెంట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల మణుగూరు ఏరియాలో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వేకెన్సీ భర్తీ చేశారని కానీ కొండాపురం మైన్‌లో అండర్ గ్రౌండ్ కార్మికులను సర్ఫేస్‌కు డిప్యూటేషన్ పై పంపిస్తూ వారికి అండర్ గ్రౌండ్ అలవెన్స్ రాకుండా చేస్తున్నారని విమర్శించారు. ఎవరైతే సర్ఫేస్ మజ్దూర్లుగా ప్రమోషన్ పొంది ఉన్నారో వారిని ట్రాన్స్ఫర్ చేయకుండా మైన్‌లోనే ఉంచుకొని డ్యూటీలు చేయించుకుంటున్నారని అన్నారు. మైన్ మేనేజ్మెంట్ పనిచేసే వారికి యాక్టింగ్‌లు రాయకుండా ఇతరులకు యాక్టింగ్ రాయడం నిబంధనలకు విరుద్ధం అని అన్నారు. దీనివలన న్యాయంగా కష్టించి పనిచేసిన వారికి అన్యాయం జరుగుతుందని అన్నారు. వారికి వేతనాల్లో కూడా నష్టం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై పలుమార్లు మైన్ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం ఉండడం లేదని అన్నారు. కొందరి బాగు కోసం అందరిని నష్టపరచడం సబబు కాదని అన్నారు. ముఖ్యమైన విధులు నిర్వహిస్తున్న వారితో ఉన్నత స్థాయి అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వలన కార్మికులకు ఏ సూచన ఇవ్వదలిచారో చెప్పాలని అన్నారు. ఇకనైనా మేనేజ్మెంట్ సరి అయిన చర్య తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు పార్టీలతోనే మన్యానికి మనుగడ

పట్టణ అభివృద్ధి కోసం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు

నవతెలంగాణ-భద్రాచలం

దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాద ఉన్మాద సంస్కృతి భద్రాచలం ఏజెన్సీలో విస్తరించకుండా ఉండటంతో పాటు భద్రాచలం నియోజకవర్గం అవినీతి రహిత అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) అభ్యర్థిని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు కోరారు. శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో 'ఎన్నికల వ్యూహాలు' 'ఎత్తుగడలు' అనే అంశంపై జరిగిన స్టడీ సర్కిల్‌కి ఆయన వక్తగా వచ్చి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం సీపీఐ(ఎం) పాలనలోనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. 2009లో కూడా ఒక్క అవకాశం అంటూ మాయమాటలు చెప్పి పదవిలోకి వచ్చిన వారు భద్రాచలం నియోజకవర్గం ప్రజలను ఎన్ని రకాలుగా ఇబ్బందులు గురి చేశారో ఈ ప్రాంత ప్రజలు మరువకూడదని కోరారు. భద్రాచలం ఎమ్మెల్యేలుగా సున్నం రాజయ్య, కుంజా బొజ్జి, ముర్ల ఎర్రయ్యరెడ్డి, పార్లమెంటు సభ్యులుగా మీడియం బాబురావు పదవీకాలంలో భద్రాచలం నియోజవర్గం విద్య, వైద్యం, విద్యుత్, తాగు సాగునీరు రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ప్రశాంతంగా ఉన్న భద్రాచలం మన్యంలో మతోన్మాద చిచ్చులు పెట్టేందుకు బీజేపీ దాని అనుబంధ బీఆర్ఎస్ పార్టీలు చూస్తున్నాయని, ఆ పార్టీల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ స్టడీ సర్కిల్ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా జిల్లా కమిటీ సభ్యురాలు మలపాటి రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకటరామారావు, నాదెండ్ల లీలావతి, సంతోష్ కుమార్, సభ్యులు లక్ష్మణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



పోడు భూములు పంచిన సీపీఐ(ఎం) పార్టీకే మా ఓటు

- సత్యనారాయణపురం గ్రామం పోడు సాగుదారులు తీర్మానం
- అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని తీర్మానం
- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మచారి

నవతెలంగాణ-చర్ల

సత్యనారాయణపురం గ్రామంలో పోడు భూములు పంచి ఆదివాసులను రైతులుగా అభివృద్ధి చేసిన సీపీఐ(ఎం) పార్టీకే ఓట్లు వేసి గెలిపిస్తామని పోడు సాగుదారులు ఏకగ్రీవంగా తీర్మానించారు. శుక్రవారం సత్యనారాయణపురం గ్రామంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ తాటి నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి హాజరై మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ చేపట్టిందని, సున్నం రాజయ్య భద్రాచలం ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో రహదారులు అంతర్గత రోడ్లు, విద్య, వైద్యం పరంగా పేదలకు పోడు భూముల పట్టాలు వచ్చే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేశామని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే రహదారులు ధ్వంసం కావడానికి అభివృద్ధి కుంటుపడే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. ఏజెన్సీ అభివృద్ధి కోసం కులాలకు, మతాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి ఆనాటి మహనీయులు సున్నం రాజయ్య, కుంజా బొజ్జి ఈ మండలంలో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. పేదల పక్షాన నిలబడే సీపీఐ(ఎం) బరిలో ఉండే నాయకుడిని గెలిపించాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఏం చేయలేదని, 9 ఏళ్ల కాలంలో ధరలు పెంచుతూ వచ్చిన ఈ ప్రభుత్వాలు ఎన్నికలు వచ్చేవరకు గ్యాస్ రూ.500 కే ఇస్తామని ఉచిత ఆర్భాట ప్రచారం చేస్తున్నారని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్న వీరికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, మండల నాయకులు, బందెల చంటి, లక్ష్మీనరసు, నాగేశ్వరరావు, రవి, లక్ష్మయ్య, కాంతయ్య సీతయ్య, నాగేషు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

- అధికారులు ప్రలోభాలకు స్వేచ్ఛనిస్తున్నారు
- వ్యవసాయ మార్కెట్ వద్ద ఉన్న తనిఖీ కేంద్రాన్ని ఎత్తివేయాలి
- విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఖమ్మం

జిల్లా ఎన్నికల నిబంధనలను పార్టీలు ఉల్లంఘిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ పార్టీల ప్రతినిధులను లక్షలు పెట్టి కొనుగోలు చేయటం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం జిల్లాలోనే జరుగుతుందని అన్నారు. ఉదయం ఒక పార్టీలో చేరిన వారు సాయంత్రం మరో పార్టీలోకి చేరుతున్నారని ఆరోపించారు. ఇలా మూడుసార్లు మారిన వాళ్లు కూడా ఉన్నారని అన్నారు. ఒక కార్పొరేటర్‌కు రూ.25 నుంచి 35 లక్షలు బేరాలు నడుస్తున్నాయని, ఉన్న పార్టీలో నుంచి మరో పార్టీకి పోతే రూ.25 లక్షలు తిరిగి అదే పార్టీలోకి వస్తే రూ.35 లక్షలు ఇంత ఓపెన్‌గా బేరసారాలు జరుగుతుంటే ఎన్నికల అధికారులు, నిఘా వ్యవస్థ ఏం చేస్తున్నట్లు అని తెలిపారు.

అధికారులు ఎన్నికల నిబంధనల పేరుతో సామాన్యులను మాత్రం ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు అధికారులు కోట్ల రూపాయలు సీజ్ చేశారని, వీటిల్లో ఒక్క రూపాయి కూడా ఎన్నికలకు సంబంధించిన డబ్బులు కావని, ఇవన్నీ ప్రజలు, వ్యాపారులు, రైతులు తమ అవసరాల కోసం తీసుకెళ్తుండగా పట్టుకున్న డబ్బులన్నారు.. ఖమ్మం మార్కెట్లో దీనిపై గురువారం ఆందోళన కూడా జరిగిందని తెలిపారు .వ్యాపారస్తులు ఖరీదార్లు బ్యాంకు దగ్గర నుంచి డబ్బు తీసుకొని వస్తుంటే వారిని ఫాలో అయ్యి అక్కడికి వచ్చి పట్టుకోవడం.. బ్యాంకు రసీదు చూపించి నప్పటికీ ఆ డబ్బులు తర్వాత తీసుకోండని డబ్బులు సీజ్ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తమ పండించిన పంటలకు వ్యాపారులిచ్చిన డబ్బులు తీసుకొని వెళుతున్న వారి వెంబడించి రైతుల డబ్బులు సైతం పట్టుకుంటున్నారని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం బ్యాంకు నుంచి కానీ వ్యాపారుల రసీదులు ఉంటే తీసుకెళ్లొచ్చు అని చెప్తున్నారని కానీ అధికారులు అవేవీ పట్టించుకోకుండా వారి టార్గెట్ల కోసము ఏమో కానీ ఆ డబ్బుల్ని, వాటికి సంబంధించిన పేపర్లు చూపిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా సీజ్ చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ప్రజలు, రైతులు వ్యాపార లావాదేవీలు జరగకపోవడం వలన నష్టపోతున్నారని, తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం దీనిని సవరించాలన్నారు. వ్యవసాయ మార్కెట్ వద్ద ఉన్న తనిఖీ కేంద్రాన్ని ఎత్తివేయాలని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యని నివారించాలని డిమాండ్ చేశారు. గురువారం ముగ్గురు వ్యాపారుల ఒక్కొక్కరి వద్ద నుండి మూడు లక్షల రూపాయలు రైతులకు ఇచ్చే డబ్బులను పట్టుకున్నారని, దీనివల్ల రైతులు, వ్యాపారులు మార్కెట్లో ఆందోళన నిర్వహించారని తెలిపారు. దీంతో కొన్ని గంటలపాటు మార్కెట్లో కొనుగోళ్లు స్తంభించాయన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఓటర్లకు పంచడానికి మద్యం నిల్వలు భారీగా ఉన్నాయని, ఇప్పటికే ప్రచారాలకు తిరిగే వారికి మద్యం సరఫరా చేస్తున్నారని, అంతేకాకుండా ఇంకా నిల్వలు ఉంచారని, దీనిపై ఎక్సైజ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, డబ్బులు పంచడానికి జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికి రూ.50 కోట్ల రూపాయలు నియోజకవర్గాలకు చేరుకున్నాయని తెలిపారు. దీనిపై అధికారులు నిఘా పెడితే ఆ డబ్బులు దొరికే అవకాశం ఉందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, నవీన్ రెడ్డి, అర్బన్ మండల కార్యదర్శి ఎస్‌కే మీరా, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటేయండి....

- మరోసారి సేవ చేసే అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నేలకొండపల్లి

దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల పేదల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తకొత్తూరు, తిరుమలాపురంతండా, అజయ్‌తండా, రాజారాంపేట, రాజేశ్వరపురం, మూటాపురం, శంకరగిరి తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, పూలమాలలతో కందాలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలుత నేలకొండపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ 24 గంటలు పేదల గురించి ఆలోచించే మంచి మనసున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల బిడ్డలు ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువుకుంటేనే ఆ కుటుంబంతో పాటు సమాజం బాగుపడుతుందన్నారు. పేద విద్యార్థులంతా చక్కగా చదువుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రానున్న ఐదు ఏళ్ల మరింత అభివృద్ధి చేసేందుకు నిండు మనసుతో ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, తనను ఆశీర్వదించాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమావేశం మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, పార్టీ మండల కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, కోటి సైదారెడ్డి, సర్పంచులు రాయపూడి నవీన్, వల్లాల రాధాకృష్ణ, భూక్య సుధాకర్, ఎంపిటిసి శీలం వెంకటలక్ష్మి, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | నవంబర్ 04-2023 www.navatelangana.com

కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి

- కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో

తుళ్లూరి, పాయం



నవతెలంగాణ-అశ్వాపురం

కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పార్టీ గెలుపు కోసం అంకితభావంతో పనిచేయాలని డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గం అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని తుళ్లూరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలతో ముందుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎనలేవిమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో అరాచకాలు భూ కబ్జాలు ఎక్కువయ్యారని ఈ సందర్భంగా పాయం అన్నారు. మరో మారు బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే ప్రజలు తీరువమైన ఇబ్బందుల్లో ఇరుక్కుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, గాదే కేశవరెడ్డి, తుక్కని మధుసూదన్ రెడ్డి, బేతం రామకృష్ణ, కామటం నరేష్, సర్పంచులు పోడియం సుజాత, బట్ట సత్యనారాయణ, కొరసా ముత్తయ్య, ఎస్కే ఖదీర్, గాదే వెంకటరెడ్డి, తూము రాఘవులు, వేమనపల్లి రమేష్, ఎండి సరిపోద్దిన్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయండి

- విప్, రేగా, ఎంపీ కవిత



నవతెలంగాణ-మణుగూరు

పినపాక శాసనసభ్యులుగా రేగా కాంతారావు గెలిపించాలంటే కారు గుర్తుపై ఓటెయ్యాలని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పీవీ కాలనీలో టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. టీబీజీకేఎస్ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత, రేగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, ఏరియా ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ రావు, జడ్పీటీసీ పోషం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మెచ్చా గెలుపు కోరుతూ ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-ములకలపల్లి

అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తొలుత సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల నాయకులు ఎన్నికల ప్రచార రథాలకు జెండా ఊపి ప్రచారాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో మెచ్చా చేసిన అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చాకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీటీసీ మెహరామణి, నాయకులు శెనగపాటి సీతారాములు, పుష్పాల చంద్రరావు, కొండవీటి రాజారావు, బండి కొమరయ్య, బిక్కుమళ్ల సుధాకర్, కోండ్రు సుందర్రావు, యువజన నాయకులు తాటి ప్రవీణ్, పామర్తి గోపి, గంట్రు కృష్ణ, పుష్పాల సాయి, జైభీమ్ నరసింహ, పొక్కిలి రాజు, కొట్టే శేషు, ఏసుపాక వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా రెండవసారి గద్దల నియామకం

నవతెలంగాణ-పాల్వంచ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండల అధ్యక్షులుగా గద్దల రమేష్‌ని నియమిస్తూ నియామక పత్రాము డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అలుపెరుగని శ్రమతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మాకు బాధ్యతలు ఇచ్చినందుకు డీసీసీ అధ్యక్షులు పొడెం వీరయ్యకు, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకు, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరికి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి అదే విధంగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ సత్తచటుతామని, అరు గ్యారంటీ కార్డులను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకొని వెళతానని కాంగ్రెస్ పార్టీ నా ఊపిరి అధికారంలోకి వచ్చే వరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

పదోన్నతి పొందిన వారి అభినందనలు

- బార్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్

కొత్తగూడెం : కొత్తగూడెం బార్ అసోసియేషన్ మాజీ సభ్యులు డివి. నాగేశ్వరరావు (నగేష్) జిల్లా జడ్జిగా పదోన్నతి పొందటం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ హర్షం ప్రకటించింది. బార్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ డి.వి. నాగేశ్వర్ రావు హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తూ ప్రమోషన్ పొందినట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగూడెం అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, ఖమ్మం బార్ అసోసియేషన్ మాజీ సభ్యులు కె.మురళీ మోహన్ భువనగిరి సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తూ, మంద వెంకటేశ్వరరావు వరంగల్ సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తూ పదోన్నతి పొందారని తెలిపారు.

భార్యను నరికి చంపిన భర్త

మణుగూరు : వృద్ధాప్యంలో తోడుగా ఉండాల్సిన భార్యను క్షణికావేశంలో భర్త కడతేర్చిన సంఘటన మణుగూరులో చోటుచేసుకుంది. శుక్రవారం మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ పరిధిలోని రామాలయం ఎదురు సందులో గట్టి గొప్పల మంగతాయారు (65) భర్త గట్టి గొప్పల రాములు రాత్రి సుమారు మూడు గంటల సమయంలో క్షణికావేశంలో గొడ్డలితో నరికి చంపాడు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. డీఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో సిఐ రమాకాంత్, ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ మళ్లింపు....ప్రజలు సహకరించాలి : డీఎస్పీ

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెంలో ఈ నెల 5వ తేదీన పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరగనున్న ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభ సందర్భంగా భద్రతా కారణాల దృష్ట్యా 4 గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలు, ట్రాఫిక్ మళ్ళింపులను విధించడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ శుక్రవారం ప్రకటనను విడుదల చేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు భద్రతా కారణాల దృష్ట్యా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందన్నారు. కావునా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. భద్రాచలం నుండి ఖమ్మం వైపు వెళ్ళు వాహనాలకు కొత్తగూడెం పట్టణంలోకి మధ్యాహ్నం12 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అనుమతి లేదు. భద్రాచలం నుండి పాల్వంచ మీదుగా టేకులపల్లి, ఇల్లందు నుండి ఖమ్మం వెళ్ళాలి. భద్రాచలం నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలు పాల్వంచ నుండి దమ్మపేట రోడ్ మాదారం అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట వద్ద విజయవాడ రోడ్‌కు చేరుకొని వెళ్ళాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

కొత్తతరం నాయకులను ఎన్నుకోవాలి

- యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్తు
- బీఎస్పీ అసెంబ్లీ అభ్యర్థి యెర్రా కామేష్



నవతెలంగాణ-కొత్తగూడెంలి

మూస ధోరణిలో ఎన్నికల్లో ఎప్పుడు ఒకే వ్యక్తిని ఎన్నుకోవడం వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16,17,18వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కలియతిరిగారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కామేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మలోత్ వీరు నాయక్, తాటిపల్లి శ్రవణ్, శెట్టి రాంబాబు, శారద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభా ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెంలో ఈనెల 5వ తేదీన జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ జరుగుతుంది. ఈ సభలో బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ఈ సభ నిర్వహణ, ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాల ఎన్నికల ఇంఛార్జిలు కోనేరు సత్యనారాయణ, ఉప్పల వెంకటరమణలతో కలిసి పరిశీలించారు. సభ ఏర్పాట్లలో నిమగ్నమైన వారికి ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావులు పలు సూచనలు, సలహాలు చేశారు.

నామినేషన్ల బోణి...

- తొలిరోజు రెండు దాఖలు

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజక వర్గంలో తొలి రోజు నామినేషన్ల పర్వం మొదలైంది. ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేష్ల దాఖలుకు ఎన్నికల సంఘం గడువు విధించిన నేపద్యంలో తొలి రోజు శుక్రవరాం కొత్తగూడెం 117 అసెంబ్లీ స్థానానికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులే గుండపనేని సతీష్, ఇమంది ఉదయ్ కుమార్‌లు స్వతంత్ర అభ్యర్థులుగా పత్రాలు దాఖలు చేశారు. కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

ఫోటోగ్రాఫర్ ఆత్మహత్య

మణుగూరు : మణుగూరు మండలం వివేకానంద నగర్‌లో నివాసముంటున్న అక్కినేపల్లి శ్రీనివాస్ (30) గురువారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి తల్లిదండ్రులు లేరు. సోదరి హైదరాబాదులో ఉంటుంది. శుక్రవారం ఉదయం ఇంటి యజమానులు పోలీసుల ఫిర్యాదు చేయగా సీఐ రమాకాంత్, ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

ఇల్లందు : అమర వీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవంలో భాగంగా శుక్రవారం ఇల్లెందు మండలం రేపల్లెవాడలో కామ్రేడ్ చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న), కామ్రేడ్ అనబత్తుల కుమార్ స్మారక స్థూపాల వద్ద జరిగిన అమరవీరుల వర్ధంతి కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనబత్తుల వెంకన్న, ఎస్కే సైదులు, అనబత్తుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్ళపల్లి : అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకై పోరాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు కొమరం సత్యనారాయణ, సబ్ డివిజన్ కార్యదర్శి పూనెం రంగన్న, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు అనంతోగు, లక్ష్మిపురం, సీతారాంపురం, తదితర గ్రామాల్లో అమరవీరులు పూనెం సూరన్న, పాయం బుర్రక్క, తదితరుల స్తూపాల వద్ద జెండా ఆవిష్కరణ చేసి, నివాళులు అర్పించి సంస్మరణ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళపల్లి సబ్ డివిజన్ నాయకులు ఉప్పయ్య, యనగంటి రమేష్, గొగ్గెల పాపారావు, బొమ్మెర వీరన్న, బుచ్చిరాజు, తోట భద్రయ్య సుభద్ర, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

టేకులపల్లి భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బానోతు ఉక్లా, మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు దుబాకుల ప్రసాదులు ప్రజలకు పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని కాచినపల్లి అమరవీరుల స్థూపం దగ్గర ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ జెండా ఆవిష్కరించారు. పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్, రమేష్, సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, నిత్యావసర సరుకుల వితరణ

నవతెలంగాణ-మణుగూరు

దానధర్మా ట్రస్ట్ చైర్‌పర్సన్ గంటా రాధా ఆధ్వర్యంలో ఏడూళ్ళ బయ్యారం రాయగూడెం గ్రామంలో చిటిమల సురేష్ అనే యువకుడు బతకమ్మ నిమజ్జనం కోసం గోదావరి కెళ్ళి గోదావరిలో పడి మరణించాడు. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న రాధా వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్టు బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాటుసారాయి పట్టివేత...అదుపులో ఇద్దరు వ్యక్తులు

చంద్రుగొండ : అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాను జిల్లా ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని రావికంపాడు గ్రామ పంచాయతీ దుబ్బ తండా సమీప ప్రాంతంలో నాటు సారాను తయారు చేస్తున్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు చేశారు. ఈ దాడులలో అక్రమంగా నాటు సారాయి తయారు చేస్తున్న మహిళలను అధికారులు పట్టుకున్నారు. దాడులలో భాగంగా నాటు సారాను తయారు చేసి అమ్మకానికి సిద్ధం చేస్తుండగా పట్టుబడ్డారు. ఎనిమిది లీటర్ల నాటు సారాను ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్ఐ సాయికుమార్, సిబ్బంది కిరణ్, ముత్తయ్య, రామారావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ

ఖమ్మం

శనివారం | నవంబర్ 04 2023 | www.navatelangana.com

సీసీ కెమెరాల నిఘా నడుమ... నామినేషన్ ప్రక్రియ

- తొలిరోజు నమోదుకాని నామినేషన్లు

నవతెలంగాణ-సత్తుపల్లి

స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ శుక్రవారం మొదలైంది. నిరంతరంగా సీసీ కెమెరాల నిఘా నడుమ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. విద్యుత్ సరఫరా నిలిచినా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. ఇవి ఖమ్మం కలెక్టరేట్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్ ఎన్నికల కమిషన్ కార్యాలయానికి అనుసంధానం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రవేశ మార్గం నుంచి మొదలుకొని నామినేషన్లు స్వీకరించే టేబుల్ వరకు 6 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తహసీల్దారు కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు ఉన్న చేయించుకొనే వారికి శ్లాట్ బుకింగ్ పత్రాలున్నా నిర్ధారణ జరిగాకే అనుమతిస్తున్నారు. స్థానిక పోలీసులకు తోడుగా సీఆర్పీఎఫ్ బలగాలు పటిష్ట బందోబస్తును నిర్వహిస్తున్నారు. ఎన్నికల కమిషన్ గుర్తింపు లేకుంటే ఎన్నికల నిర్వహణ సిబ్బంది సైతం అనుమతించడం లేదు. కార్యాలయం చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు. సబ్ రిజిస్ట్రార్, సబ్ జైలు, ఎస్టీవో కార్యాలయాలకు వెళ్తే వారికోసం జలగంనగర్ నుంచి దారిని ఏర్పాటు చేశారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు

నవతెలంగాణ-కారేపల్లి

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై శుక్రవారం కేసులు నమోదు చేసినట్లు, నాటుసారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలానికి చెందిన బాలు అక్రమంగా నాటుసారా తయారు చేస్తూ కారేపల్లి మండలం జైత్రాంతండాలో విక్రయాలు సాగిస్తున్నాడని పక్కా సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈదాడులలో 20 లీటర్ల సారా, ద్విచక్ర వాహనంను పట్టుకున్నట్లు బాలును అరెస్టు చేసినట్లు తెలిపారు. సింగరేణి మండలంలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి 125 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నాటు సారా తయారి, విక్రయాలు జరిపిన అక్రమంగా బెల్టుషాపులలలో మద్యం అమ్మకాలు చేసిన కఠినచర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు.

గుండెపోటుతో వృద్ధుడు మృతి

నవతెలంగాణ-కారేపల్లి

పింఛన్ తీసుకోని ఇంటికి వెళ్తూ వృద్దుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం బస్వాపురం సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పెద్దమడెంపల్లికి చెందిన కొరివి రత్నం (70) వృద్దుడు తన పింఛన్ పైకాన్ని గాంధీనగర్ ఎస్‌బీఐకి 5 కిలోమీటర్ దూరం కాలినడకన వచ్చాడు. పింఛన్ తీసుకున్న రత్నం తిరిగి ఇంటికి నడుస్తూ వెళ్తున్న క్రమంలో బస్వాపురం సమీపంలో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. దీనిని గమనించిన చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు. వృద్దుడు సమీపం గ్రామ వ్యక్తి కావటంతో కుటుంబ సభ్యులకు కబురు చేయటంతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్ళిన కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్లాస్టిక్ రీసైకిల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

ప్లాస్టిక్ రీసైకిలింగ్ చేసే ఓ పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొన్నెకల్లులో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం, బోజుపూర్ జిల్లా సందేశ్ తాలూకా మనియద్ గ్రామానికి చెందిన తుంటూన్సెంగ్ (35) గత ఐదేళ్లుగా మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో నివాసం ఉంటూ, అక్కడే ప్లాస్టిక్ రీ–సైకిలింగ్ చేసే ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఉదయం ఓ ప్లాస్టిక్ డ్రమ్మును మిషన్‌పై ఉంచి కత్తిరిస్తుండగా డ్రమ్ము ఒత్తిడికి గురై పేలింది. దీంతో డ్రమ్మును కత్తిరిస్తున్న మిషన్‌కు ఉన్న ఇనుప బ్లేడ్ విరిగి ముక్కలు ముక్కలు అయి డ్రమ్మును కత్తిరిస్తున్న తుంటూన్సెంగ్‌కు ఒంటిపై గుచ్చుకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశ్రమ యజమాని ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు

నవతెలంగాణ -ఎర్రుపాలెం

గర్భిణీలు ప్రసవ సమయాలలో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించితే సర్జరీ నిర్వహిస్తారని ప్రభుత్వ ఆస్పటల్ నందు సుఖ ప్రసవాలు జరుగుతాయని గర్భిణీలకు వైద్యులు పుష్పలత, సమీరా వివరించారు. బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు సరళ, స్నేహ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

షర్మిల మద్దతుతో కాంగ్రెస్ బలం రెట్టింపు అయిందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటిప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో సాయిగణేష్ నగర్‌లోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో షర్మిల కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, బాబు, రూప్ సింగ్, నాగండ్ల శ్రీనివాసరావు, వెంకన్న, హరినాథబాబు, పాపా నాయక్ పాల్గొన్నారు.

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

పోలీస్ బందోబస్తు, హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నవతెలంగాణ-వైరా

వైరా ఎస్టీ నియోకవర్గం (115) ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమయింది. వైరా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణ కేంద్రంలో నేటి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారు. వైరా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారు. వైరా ఏసీపీ రెహమాన్ ఆధ్వర్యంలో సిఐ సాగర్, ఎస్ఐ మేడా ప్రసాద్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసే అభ్యర్థి తో పాటు ప్రతిపాదించే అభ్యర్థి, బలపరిచే వారు మాత్రమే రిటర్నింగ్ అధికారి వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలను ఈ నెల 10 తేదీ వరకు స్వీకరిస్తారు.

కేసీఆర్ హయాంలో విద్యారంగం నిర్వీర్యం : ఎస్ఎఫ్ఐ

నేలకొండపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో విద్యారంగం నిర్వీర్యమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్ష కార్యదర్శులుగా గణేష్, పవన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గర్ల్స్ కమిటీ కన్వీనర్ గా ప్రసన్నతో పాటు 21 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు బోడ వెంకట్, ఇరుకు శ్రీను, గణేష్, మొలాన్, నాగరాజు, కే మహేష్, యాకూబ్, షేక్ డేవిడ్ రాజ్, షేక్ మౌలాన్, శిరీష పావని, స్వాతి, రేష్మ ప్రవళిక పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో

తల్లాడ : తల్లాడలో గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని శుక్రవారం పార్టీ శ్రేణులు నిర్వహించారు. సత్తుపల్లి శాసనసభ స్థానానికి సండ్ర వెంకట వీరయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, పట్టణ అధ్యక్షులు జివిఆర్, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటి, సొసైటీ డైరెక్టర్ డి రాజశేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు దుపాడు నరేష్, మండల కో ఆప్షన్ సభ్యులు, షేక్ యూసఫ్ పాల్గొన్నారు.

లింగాల కమలరాజును గెలిపించాలి

ఎర్రుపాలెం: ఈ నెల 30 తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో మధిర నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తు న్న లింగాల కమల్ రాజు కు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి పా ర్టీ మేనిఫెస్టోని అందించి కమల్ రాజు విజయాన్ని కాం క్షిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్ర మైన ఎ ర్రుపాలెంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, గ్రామ పంచాయతీ స ర్పంచ్ మొగిలి అప్పారావు,మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు,ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి, గు ర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ రవి, నండ్రు రవి పాల్గొన్నారు.

బాణాపురం హైస్కూల్‌ను సందర్శించిన డీఈవో

ముదిగొండ : ఎస్ఈఎఎస్ పర్యవేక్షణలో భాగంగా మండల పరిధిలో బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా హైస్కూల్ లో విద్యార్థిని,విద్యార్థులు రాస్తున్న పరీక్షలతోపాటు, మధ్యాహ్న భోజనమును ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనాన్ని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇవి రామిరెడ్డికి ఆయన సూచించారు.ఆయన వెంట ఎస్ఈఎఎస్ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ ఎఎం శ్రీనివాస్, హైస్కూల్ హెచ్ఎం ఇ .వెంకటరామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భరత్ టెక్నో స్కూల్ నందు ఘనంగా రెడ్ డే వేడుకలు

మధిర : మధిర పట్టణంలోని భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్ అధినేతలు శీలం వెంకటరెడ్డి, విద్యాలత ఆదేశాల మేరకు శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో రెడ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రెడ్ డ్రస్సులు ధరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,స్రవంతి, రవీందర్ రెడ్డి,నాగరాజు,అజీమ్,పాషా, గణేష్,రమేష్,పిఈటీ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

ముదిగొండ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్సీ) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న హైదరాబాదు నగరంలో జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కో–ఇంచార్జ్ పడిశాల నాగేశ్వరరావుమాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముదిగొండలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు కట్టకూరి సురేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి నాగరాజు, నాయకులు ఇరుకు రమేష్ మాదిగ, కట్టకూరి మల్లేష్ మాదిగ,రాయబారపు పాల్గొన్నారు.

8 లీటర్ల నాటు సారా పట్టివేత

దుమ్ముగూడెం : ద్విచక్రవాహనంపై తరలిస్తున్న ఎనిమిది లీటర్ల నాటు సారాయిని దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఎస్సై పోటు గణేష్ స్టేషన్ సిబ్బంది కలిసి నర్సాపురం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద వస్తూ పోలీసు వారిని చూసి కంగారు పడుతూ కనిపించాడు. పోలీసులు అతని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఎనిమిది లీటర్ల నాటు సారాయి ఉంది. దీంతో పోలీసులు రవాణా చేస్తున్న నాటు సారాయిని ద్విచక్ర వాహనమును, వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో ఏపీలోని గుండువారిగుడెం గ్రామం యాటపాక మండలానికి చెందిన మాలోత్ రాంపతి అని తెలిపాడు. ఈ నాటు సారాయిని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నానని చెప్పగా అతని వద్ద నుండి నాటు సారాయిని, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని, అతన్ని అదుపులోకి తీసుకొని ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భద్రాచలం గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే..!

టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్

భద్రాచలం : భద్రాచలం గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని టీపీసీసీ సభ్యులు బడగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవంబర్ 30వ తేదీ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొదెం వీరయ్య అత్యధిక మెజారిటీతో విజయం సాధించబోతున్నారన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, బత్తుల తిరుపతయ్య, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు పరుస్తాం

నవతెలంగాణ -ఎర్రుపాలెం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలలో అమలు పరుస్తామని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమలాపురం గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజ యం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేస్వరరెడ్డి, పీసిసి సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శీలం శ్రీనివాసరెడ్డి,బం డారు నరసింహారావు, నాయకులు అనుమోలు కృష్ణారావు, మల్లెల లక్ష్మణ రావు, తలపురెడ్డి వెంకట్రామిరెడ్డి, పాముల లక్ష్మణరావు, ముల్లంగి లాజరు, బాణావత్ మంగ, పర్సు, గద్దల రాబట్టు, గద్దల జమలయ్య, గద్దల రాజారత్నం, పాతూరు వెంకట్రావు, కొప్పర్తి కష్ణారెడ్డి, జగన్ రెడ్డి పాల్గొన్నారు.

శిఖరం అధిరోహించనున్న వీఎం బంజర వాసి

నవతెలంగాణ-పెనుబల్లి

పెనుబల్లి మండలం వీఎం.బంజర గ్రామానికి చెందిన బర్మావత్ మోతి కుమార్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద శిఖరం అధిరోహించడానికి రష్యా దేశానికి ప్రయాణమైన సందర్భంగా శుక్రవారం స్నేహితులు కలిసి మోతి కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ మోతే కుమార్ క్షేమంగా పర్వతాన్ని అధిరోహించి దేశ జాతీయ పతాకాన్ని ఎగరవేసి దేశం ప్రతిష్టను కాపాడుతాడని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చలమాల నరసింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బెజవాడ సాయి శేషు, కరాటే మాస్టర్ శివ, స్నేహితులు చక్కిరాల వంశి మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

నవతెలంగాణ–మణుగూరు

సింగరేణి కార్మికుల జీవితాలలో సీఎం కేసీఆర్ వెలుగులు నింపాడని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం పీకే ఓసీ 2లో సింగరేణి కార్మికులతో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో రేగా, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావులు మాట్లాడారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత సింగరేణి సంస్థలు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి కార్మిక లోకమంతా ఆయనకు అండగా నిలుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

నవతెలంగాణ–కొత్తగూడెం

కొత్తగూడెం వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత విజయం కొత్తగూడెం ఆధ్వర్యములో శుక్రవారం కీ.శే.మొరిశెట్టి పూర్ణచందర్ రావు, కీ.శే. మొరిశెట్టి సుధల జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేశారు. వారి కుమారులు మొరిశెట్టి భవాని ప్రసాద్, మొరిశెట్టి నరసింహారావు, వనవాసి కళాపరిషత్తు, కొత్తగూడెం ఆధ్వర్యంలో 10 మండలాలకు సంబందించిన 100 మంది పురుషులు, స్త్రీలు, పిల్లలు అందరికి వస్త్రములు అంద జేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చెయ్యండి

బీఆర్ఎస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణచైతన్య

నవతెలంగాణ-ఖమ్మం

ఈ నెల ఐదో తేదీ జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీన సత్తుపల్లిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా అభివద్ధిలో ముఖ్యపాత్ర పోషించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపు లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఐదో తేదీ సభను విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కషిచేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పదికి పది స్థానాలు గెలుచుకుని బీఆర్ఎస్ సత్తా చాటుదామని అన్నారు. ఇందుకు గాను ఖమ్మం పార్లమెంటు ఎన్నికల సమన్వయ కమిటీ కీలక బాధ్యత పోషించాలని అన్నారు. నాయకులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సమన్వయ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, సభ్యులు పల్లా రాజశేఖర్,పులిపాటి ప్రసాద్, ఆకుల మూర్తి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీలు అమలు పరుస్తాం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలలో అమలు పరుస్తామని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమలాపురం గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజ యం సాధిస్తుందని అన్నారు.మధిర నియోజ వర్గ కాం గ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమా ర్క కు హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు గెలిపే లక్ష్యం గా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేస్వరరెడ్డి,పీ సి సి సభ్యులు శీలం ప్ర తాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శీలం శ్రీనివాసరెడ్డి,బం డారు నరసింహారావు,నాయకులు అనుమోలు కష్ణా రావు,మల్లెల లక్ష్మణ రావు,తలపురెడ్డి వెంకట్రామిరెడ్డి, పాముల లక్ష్మణరావు, ముల్లంగి లాజరు, బాణావత్ మంగ, పర్సు, గద్దల రాబట్టు, గద్దల జమలయ్య, గద్దల రాజారత్నం, పాతూరు వెంకట్రావు, కొప్పర్తి కృష్ణారెడ్డి, జగన్ రెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

గిరిజన వ్యక్తి బలవన్మరణానికి యత్నం

నవతెలంగాణ - ఆళ్ళపల్లి



ఓ గిరిజన వ్యక్తి క్రిమి సంహారక మందు తాగి బలవన్మరణానికి యత్నించిన సంఘటన ఆళ్ళపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన గొగ్గెల చంద్రశేఖర్ అనే వ్యక్తి గడ్డి మందు తాగాడు. అతడి ఆరోగ్య పరిస్థితి గమనించి కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చిన వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. క్రిమి సంహారక మందు ఎక్కువగా తాగడంతో చంద్రశేఖర్ కు వాంతులు, విరోచనాలు అయ్యాయని, ఒక రోజు గడిస్తే గానీ అతడి పరిస్థితి చెప్పలేమని అక్కడి వైద్యులు తెలిపారు. పురుగుల మందు తాగడానికి కారణాలు తెలియాల్సి ఉంది.



మధిరలో ఎమ్మెల్యే భట్టి తనయుడు ప్రచారం

నవతెలంగాణ-మధిర

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ముస్లిం బజార్ నందు నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మధిర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, దారా బాలరాజు , కొణ దని, కర్నాటి రామారావు, మొండితోక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-కల్లూరు

పాలేరుమాజీ ఎమ్మెల్యే కత్తుల శాంతయ్య కుమార్తె కత్తుల అరుణ సత్తుపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని అరుణ కాంగ్రెస్ పార్టీని కోరారు. శుక్రవారం కల్లూరు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 1960 నుండి కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని పార్టీలో పని చేస్తున్నామని 1962లో పాలేరులో తొలి ఎమ్మెల్యేగా మా తండ్రి కత్తుల శాంతయ్య ఎన్నికై మూడుసార్లు పదవిని చేపట్టి పాలేరును అభివద్ధి పథంలో నడిపించారన్నారు. అప్పటినుండి పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజాసేవ చేస్తున్నానా అన్నారు. ఎలా ఆరవ తేదీ నామినేషన్ వేయడానికినిర్ణయించుకున్నట్లు తెలిపారు. మాదిగసామాజిక వర్గానికి చెందిన తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే రాధిక పోటీ చేస్తానన్నారు. ఒకవేళ తనకు టికెట్ రాకపోయినా కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వారికి మద్దతు ఇస్తానని వారు గెలుపు కోసం కషి చేస్తానన్నారు. ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతోనే పోటీలోకి దిగాలనుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాభతులు వేదిక రాష్ట్ర అధ్యక్షులు తడిక మల్ల అర్జున్ రావు, వీరబాబు, పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

నవతెలంగాణ-బోనకల్

ఇంట్లో ఉండగానే ఒకసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలి ఓ యువకుడు వెంటనే మతి చెందిన సంఘటన మండల పరిధిలోని కలకోట గ్రామంలో శు క్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కలకోట గ్రామానికి చెందిన బలుగూరి నవీన్ (29)(బుల్లిబాబు) ఇసుక ముఠామేస్త్రిగా, డప్పుకు దళం మేస్త్రిగా పనిచేస్తున్నాడు. ప్రతిరోజు లాగే ఇసుక ముఠామేస్త్రి పనికి వెళ్ళాడు. పనిచేసిన కూలీ డబ్బులు రావడంతో కూలీ డబ్బులు పనిచేసిన కూలీలందరకు తన ఇంటి వద్ద పంచి పెట్టాడు. అనంతరం తన ఇంట్లో కుర్చీలో కూర్చున్నాడు. కొద్దిసేపటికి ఒక్కసారిగా గుండెలో నొప్పి వస్తుందంటూ కుప్పకూలి కింద పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు మధిరలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మతి చెందాడు. మతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మతదేహాన్ని కాంగ్రెస్ మధిర నియోజకవర్గ నాయకులు కోట రాంబాబు, తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలిపారు.



నలుగురు కొడుకుల తండ్రి నడి రోడ్డుపై

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధి లోని కండ్రిక గ్రామానికి చెందిన మాలో తు చంద్రు (74) అనే వద్ధుడు గత మూడు రోజుల నుండి మీనవోలు పెట్రోల్ బంకుకు దగ్గరలో గల బ్రిడ్జి పైన నడి రోడ్డు పై పడుకొని ఉన్నారు. విజయవాడ నుండి మధిర వెళ్లే రహదారి కావడం తో స్థానికులు అ టుగా వెళుతూ అతని పరిస్థితి గమనించి మధిర ఆ ర్కే ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా సంఘ టన స్థలానికి చేరుకున్న డాక్టర్ దోర్నాల రామకష్ణ స్థా నిక ఎస్సై ఎం సురేష్ కు తెలియ పరిచారు.ఎస్సై సూ చనల మేరకు సదరు మాలోతు చంద్రు అనే వద్ధుడిని వైద్య చికిత్స అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్ర మానికి తరలించారు.వద్ధుని వివరాలు సేకరించ గా కండ్రిక గ్రామం అని నలుగురు కొడుకులు ఉన్నారని ఇంటి వద్ద కుటుంబ సమస్యలతో ఆరోగ్యం సహకరిం చక బయటకు వచ్చానని మూడు రోజుల నుండి బ్రిడ్జి పైనే ఉంటున్నానని బాధితుడు తెలిపారు.

కారు ప్రమాదంలో 15 గొర్రెలు మృతి

రూ. 2.50 లక్షలు నష్టం

నవతెలంగాణ-బోనకల్

కారు ప్రమాదంలో 15 గొర్రెలు మతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి రాత్రి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వంగల వంశీ శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో పొలాలలో గొర్రెలను మేపుకొని తిరిగి రోడ్డుపై వస్తుండగా బ్రాహ్మణపల్లికలకోట గ్రామాల మధ్య వైరా వైపు నుంచి మధిర వైపు వెళుతున్న కారు ఒక్కసారిగా గొర్రెలను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 15 గొర్రెలు మృతి చెందినట్లు వంశీ తెలిపాడు. వాటి విలువ సుమారు రూ 2.50 లక్షల వరకు ఉంటుందని బాధ్యత రైతు తెలిపారు.15 గొర్రెలు కారు ప్రమాదంలో ఒకేసారి మతి చెందడంతో వంశి బోరున విలపిస్తూ రోడ్డుపై పడిపోయాడు. ఆ వెంటనే తేరుకున్న డ్రైవ్ కార్ అక్కడ నుంచి పరారయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని జరిగిన సంఘటనను వంశీని అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజుని గెలిపించండి

నవ తెలంగాణ - బోనకల్



బీఆర్ఎస్ మధిర నియోజకవర్గం అభ్యర్థి లింగాల కమల్ రాజుని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి బోనకల్ గ్రామంలో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. బోనకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని అందించి లింగాల కమల్ రాజు విజయాన్ని అభ్యర్థిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కేసిఆర్ కిట్, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, కుల వత్తుల వారికి అవసరమైన సంక్షేమ పథకాలకు మద్దతుగా నిలిచేందుకు కారు గుర్తుపై ఓటేసి లింగాల కమల్ రాజుని శాసనసభ్యునిగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. అలానే మరోసారి ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్యాస్ సిలిండర్ను అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయల కే అందించడం జరుగుతుందని, అన్నపూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య రక్ష కింద 15 లక్షల వరకు ఆరోగ్యశ్రీని వర్తింపజేయడం జరుగుతుందన్నారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద 5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలందరికీ నెలకు 3000 రూపాయల జీవన వత్తి అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, మోర్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖుల్ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు

నవతెలంగాణ-కల్లూరు

కల్లూరు పట్టణంలో, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో,కొప్పురపు బలరాం-ఝాన్సి (ఈనాడు విలేఖరి) దంపతుల కుమారుడి వివాహ రిషప్సన్ కార్యక్రమానికి హాజరై అఖిల్ - ప్రవల్లిక దంపతులను సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఆశీర్వదించారు. అనంతరం కల్లూరు పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ రాధాకష్ణమూర్తి, కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ సివిల్ ఇంజనీర్ రఘునాథ్ బాబు మర్యాద కోసం ఇంకా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో, యాస వెంకటేశ్వరరావు , కాటేపల్లి కిరణ్ కుమార్ , షుగర్ ఫ్యాక్టరీ ఎండి రఘునాథ్ బాబు , కొత్తూరు కోటేశ్వరరావు , దొడ్డ అమ్ములు, అజీజ్ , మందపాటి రవీంద్రారెడ్డి , ప్రభాకర్ , వార్డ్ మెంబర్ దయ్యాల కిషోర్ దత్ , లింగాల ప్రసాద్ , చెన్నూరు మండవ శ్రీను , మాజీ వార్డ్ మెంబర్ మహబూబ్ , మాజీ వార్డ్ మెంబర్ లక్ష్మణ్ , మద్దిబోయిన నాగరాజు ,పోట్రు శ్రీనివాసరావు , బర్రి వీరయ్య, వాచ్య నాయక్ తండా లక్ష్మణ్ , మత్స్య గోపాల్ , అంజి , ఉబ్బాన వెంకటరత్నం , ధనవత్ నాగరాజు , బానోతు నరసింహారావు ,యంగల సురేష్ , గుజ్జర్లపూడి చింటూ , కొండ దుర్గయ్య , ఉబ్బన మంగపతి రావు , దంతాల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు

ముదిగొండలో నేడు భట్టి ఎన్నికల ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-ముదిగొండ

సిఎల్పీ నేత మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం ముదిగొండలో శనివారం ప్రారంభించనున్నారు. మండలపరిధిలో యడవల్లి యోగానంద లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఉదయం ఏడు గంటలకు పూజలు నిర్వహించి, అక్కడ నుండి ప్రారంభమై,ఐదు పంచాయతీలలో భట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జ్ మల్లెల అజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు.